నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | గురువారం 12-3-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 194 | పేజీలు: 8 | వెల: రూ.1/-

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం తీపి కబురు

సమ్మెకాలం జీతాలకు రూ. 235 కోట్లు విడుదల

లాభాల బాటల్లోకి తెచ్చేల కార్మికులు పనిచేయాలన్న పువ్వాడ

హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. రూ. 235 కోట్లు విడుదల చేస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని వారు ప్రశంసలు కురిపిస్తున్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్టీసీకి.. ప్రభుత్వం బ్జడెట్‌లో రూ. వెయ్యి కోట్లు కేటాయించింది. ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 60 ఏళ్లకు పొడిగిస్తూ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కాగా, సీఎం.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారినికై బోర్డు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో వెల్లడించిన విషయం తెలిసిందే. సమ్మె సందర్భంగా చనిపోయిన ఉద్యోగుల కుటుంబసభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయడంతో పాటు, వారి డ్యూటీ రాత్రి 8 గంటల వరకు ముగిసేలా చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ సమ్మె ముగింపు సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేరిందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. అసెబ్లఈ మీడియా పాయింట్ వద్ద ఎ మ్మెల్యే క్రాంతి కిరణ్‌తో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు.

కిడ్నీ పేషెంట్లకు ఇబ్బంది లేకుండా వైద్యం

కంటి వెలుగు పథకంలో 40 లక్షల మందికి అద్దాలు పంపిణీ

మండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి ఈటెల సమాధానం

హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): కిడ్నీ పేషెంట్లకు ఎలాంటి ఏం ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో భాగంగా నర్సిరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి ఇతర సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈటల సమాధానమిస్తూ... ఒక కుటుంబంలో డయాలసిస్ పేషెంట్ ఉంటే ఆ కుటుంబంలో ఎంత నరకం ఉంటుందో తమకు తెలుసన్నారు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో కిడ్నీ రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామన్నారు. కంటి వెలుగు పథకంలో 40 లక్షల మందికి అద్దాలు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే అన్ని రకాల చికిత్సలు జరగాలనేది తమ సిద్ధాంతమన్నారు. పేదలు వైద్యంపై చేసే ఖర్చు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

40 ఆస్పత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క సెంటర్‌లో ఐదు నుంచి పది మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. రోగుల తాకిడిని బట్టి అవసరమైతే 24 గంటలు సేవలు అందిస్తామన్నారు. ఒక్క పేషెంట్ కూడా ఇబ్బంది పడని పద్ధతుల్లో ఐదు, పది గంటలు వేచి ఉండకుండా రాగానే వైద్యం అందించే పద్ధతిని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో దాదాపు 10 వేల మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నట్లుగా సమాచారం. ఒక్కొక్క రోగి మీద రాష్ట్ర ప్రభుత్వం ఏడాది ఒక లక్ష 80 వేల రూపాయలు ఖర్చుచేస్తు ందన్నారు. అయినా ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా బాధితులకు వైద్య సేవలు అందిస్తామన్నారు రోగుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని అదనపు డయాలసిస్ సెంటర్లు, అదనపు మిషన్లు వాటిని ఆపరేట్ చేసే సిబ్బందిని నియమిస్తామని మంత్రి పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్ ప్రొ÷ల్ ప్రారంభిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే దీనిపై ఆలోచిస్తున్నారని చెప్పారు. చింతమడకలో హెల్త్ ప్రొ÷ల్ ప్రారంభించారని.. ముందుగా గజ్వేల్ నియోజకవర్గంలో పూర్తిచేసి. తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామన్నారు హెల్త్ ప్రొఫైల్ తో ప్రజాల ఆరోగ్యాన్ని కాపాడొచ్చన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని ఈటల రాజేందర్ అన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ కృషి

ఉచిత చేపపిల్లల పంపిణీతో పెరిగిన మత్స్య అభివృద్ధి

అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): గంగ పుత్రులను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్నదే సీఎం కేసీఆర్ ధ్యేయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రాజెక్టులు కట్టడం, చెరువును పునరుద్ధరించడంతో మత్స్యకారులకు ఆదెరువు దక్కిందన్నారు. వారికి వృత్తి పరంగా అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటోందని మంత్రి అన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యేలు పలు ప్రశ్నలడిగారు. మత్స్యకారుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 750 కోట్లతో వాహనాలు, వలలు, లైఫ్ జాకెట్లను అందజేశామని వివరించారు. మత్స్యకారులను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం, సీఎం కేసీఆర్ ఆశయమని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుకోసం కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు చేప పిల్లల పంపిణీ చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 30 లక్షల గంగపుత్రులు, ముదిరాజ్ కుటుంబాలు ఉన్నాయి. రాష్ట్రంలో 2016-17 నుంచి చేప పిల్లల పంపిణీని చేపట్టామన్నారు. అప్పటి నుంచి 2016-17లో 1.99 లక్షల టన్నుల చేప ఉత్పత్తి జరిగిందన్నారు. అదే 2017-18లో 2.7 లక్షల టన్నులు.. 2018-19లో 2.94 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరిగిందన్నారు. ఒక్కో మత్స్యకారుడికి సగటున రూ.71 వేలు ఆదాయం వచ్చే విధంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. రొయ్య పిల్లల పెంపకాన్ని కోటీ పది లక్షలతో మొదలుపెట్టి ఈరోజు ఐదు కోట్ల వరకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. గడిచిన నాలుగైదు సంవత్సరాల నుంచి మత్స్యకారులు ఆర్థికంగా బలపడ్డారని మంత్రి పేర్కొన్నారు.

కాషాయదళంలో చేరిన జ్యోతిరాదిత్య సింధియా

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జెపి నడ్డా

కాంగ్రెస్ బూజుపట్టిన విధానాలు నచ్చకే పార్టీని వీడా

దేశం నరేంద్రమోడీ చేతుల్లో సేఫ్‌గా ఉందన్న సింధియా

న్యూఢిల్లీ,మార్చి11(ఆర్ఎన్ఎ): ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కేంద్ర మాజీమంత్రి, గ్వాలియర్ రాజవంశస్తుడు జ్యోతిరాదిత్య సింధియా బీజేపీలో చేరారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ చీఫ్ జేపీ నడ్డా సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమానికి పలువురుకు కేంద్రమంత్రులతో సహా, బీజేపీ పెద్దలు హాజరయ్యారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌తో ఉన్న విభేదాల కారణంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన జ్యోతిరాదిత్య ఊహించి నట్లుగానే బిజెపిలో చేరారు. పార్టీలో సరైన ప్రాతినిధ్యం లభించడంలేదని భావించిన సింధియా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రహోంమంత్రి అమిత్ షా భేటీ అనంతరం హస్తం పార్టీకి రాజీనామా సమర్పించారు.

ఈ పరిణామం దేశ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక ఊహించి నట్టుగానే ఆయన కాషాయదళంలో చేరారు. అయితే బీజేపీ నుంచి సింధియాను రాజ్యసభకు పంపుతారని, మోదీ కేబినెట్‌లో కేంద్రమంత్రి పదవి కూడా కట్టబెడతారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ కసరత్తులు చేస్తోంది.

ఈ సందర్భంగా బీజేపీ రాజమాత విజయరాజే సింధియా కుటుంబానికి చెందిన జ్యోతిరాదిత్య సింధియా సొంతగూటికి రావడం సంతోషంగా ఉందని జేపీ నడ్డా అన్నారు. తమకు సంబంధించినంత వరకు పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన రాజమాత సింధియా అత్యంత గౌరవప్రదమైన వ్యక్తి అని అన్నారు. ఆమె కుటుంబానికి చెందిన జ్యోతిరాదిత్య పార్టీకి రావడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీలోకి తనను తీసుకున్నందుకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు జ్యోతిరాదిత్య సింధియా కృతజ్ఞతలు తెలిపారు. తన జీవితాన్ని రెండు ఘటనలు మలుపు తిప్పాయని, తండ్రి మరణం జీవితాన్ని మలుపు తిప్పిందని, ఆయన 75వ జయంతి మరోసారి తనకు కొత్త జీవితాన్ని ప్రసాదించిందని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తూ, యువతను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని అన్నారు. ఆ పార్టీలో యువత నిర్లక్ష్యానికి గురవుతోందని పేర్కొన్నారు. దీంతో దేశానికి యువత సేవలు అందించలేక పోతోందన్నారు. కమల్‌నాథ్ ప్రభుత్వం అవినీతికి కొమ్ము కాస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం విఫలమైంది. ప్రజలకు సేవ చేసే అదృష్టం బీజేపీ కల్పించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పనలో విఫలమైంద న్నారు. మధ్యప్రదేశ్‌లో అవినీతి, అక్రమాలు, ఇసుక మాఫియా అధికమైంది. ప్రజలకు సేవ చేయడానికి ప్రధాని మోదీ, అమిత్ షా తనకు అవకాశం ఇచ్చారు. అమిత్ షా, జేపీ నడ్డా మార్గదర్శనంలో పని చేస్తాను. ప్రజల సేవకు బీజేపీ కార్యకర్తలతో కలిసి పని చేస్తాను' అని సింధియా చెప్పారు. 2019లో ఎవరూ ఊహించని అద్భుతమైన తీర్పు ప్రజలు బీజేపికి ఇచ్చారని అన్నారు. ప్రధాని మోదీ చేతుల్లో దేశం సురక్షితంగా ఉందని సింధియా నిశ్చితాభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా భారత కీర్తిపతాకను మోడీ విశ్వవ్యాప్తం చేశారని అన్నారు. దేశానికి సేవచేసే అవకావం కోసం తాను బిజెపిలో చేరానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా బూజుపట్టిన విధానాలు వదులుకోలేదన్నారు. అలాగే మధ్యప్రదేశ్‌లో ప్రజలకిచ్చిన వాగ్దానాలనునెరవేర్చ లేకపోయిందన్నారు.

ఇటలీని కలవరపెడుతున్న కరోనా

-మృతుల సంఖ్య 631 చేరిక

రోమ్,మార్చి11(ఆర్ఎన్ఎ): ఇటలీలో కరోనా వైరస్ విజృంభిస్తోంది. ఇప్పటివరకు కరోనా బాధితుల సంఖ్య 8,514 చేరగా, మృతుల సంఖ్య 631 చేరింది. సివిల్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఏంజెలో బరేలీ ఈ వివరాలను వెల్లడించారు. కరోనా వైరస్ ఎమర్జన్సీ కారణంగా ఆమెకు ఇటలీ ప్రభుత్వం జాతీయ కమిషనర్ బాధ్యతలు అప్పగించింది. వ్యాధి గురైన వారిలో కొద్ది మంది 50-59 సంవత్సరాల లోపు ఉండగా, 8 శాతం మంది 60-69, 32 శాతం మంది 70-79, 45 శాతం 80-89, 14 శాతం 90 ఏళ్ల పై బడినవారు ఉన్నట్లు ఆమె వివరించారు. కరోనా కారణంగా.. ఇటలీ ప్రభుత్వం అన్ని పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు తాత్కాలికంగా రద్దు చేసింది. ప్రజలు గుమిగూడే ప్రాంతాలు.. సినిమా థియేటర్లు, నైట్ క్లబ్స్ సైతం మూసివేశారు. ప్రజలు ఎలాంటి కార్యక్రమాలున్నా రద్దు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాగా, ప్రపంచవ్యాప్తంగా.. 4 వేల మందికి పైగా కరోనా కారణంగా మరణించగా, లక్షా 13 వేల మంది వ్యాధి బారినపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ వివరాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూ హెచ్ ఓ) ప్రకటించింది. కాగా, 64 వేల మంది వ్యాధి నుంచి ఉపశమనం పొందినట్లు డబ్ల్యూ హెచ్ ఓ తెలిపింది. ఎయిర్ కెనడా మే 1 వరకు ఇటలీకి వెళ్లే అన్ని విమానాలను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. హంగేరికి చెందిన విజ్ ఎయిర్ విమాన సంస్థ కూడా ఇటలీకి వెళ్లే విమాన సర్వీసులను రెండు వారాల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

తెలంగాణకరోనా నేపథ్యంలో తెలంగాణలో హై అలర్ట్

హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో తెలంగాణలో హై అలర్ట్ ఉంది. ఎయిర్‌పోర్టులో 47,611 మందికి కరోనా స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. నిన్న ఒక్కరోజు 3,757 మందికి స్క్రీనింగ్ జరిగింది. ప్రస్తుతం గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డుల్లో 286 మంది ఉన్నారు. వైద్యుల సూచనల మేరకు ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉన్నవారు 549 మంది ఉండగా.. ఇప్పటి వరకూ గాంధీలో 268 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. 264 మందికి కరోనా నెగెటివ్ రాగా.. 21 మంది రిపోర్ట్స్ కోసం వేచి ఉన్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ అాయిలముల నందించుచు
వాయిx పాలనము జేసి ఆత్మీయుండై
భేయు వమూర్తిx నిలచిన
శ్రీయుత వై.బి. చవాను" సేవల నెంతునే !!

(మార్చి 12 వై.బి. చవాను జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

వేములవాడలో శివకళ్యాణోత్సవ వేడుకలు

భారీగా తరలివస్తున్న భక్తులు

రాజన్నసిరిసిల్ల,మార్చి11(ఆర్ఎన్ఎ): వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో అంగరంగ వైభవంగా శివ కల్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం నుంచి ఐదు రోజుల పాటు శివ కల్యాణ ఉత్సవాలు జరగనున్నాయి. గురువారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారి కల్యాణం జరగనుంది. స్వామివారి కల్యాణ మండపంలో స్వస్తి పుణ్యాహవాచనం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభి షేకాన్ని అర్చకులు నిర్వహిస్తున్నారు. కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే భా రీగా తరలివచ్చి ధర్మగుండంలో పవిత్ర స్నానాలను ఆచరించి, తలనీలాలు సమర్పించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. గండదీపం, పల్లకీ సేవలు, పెద్దసేవలు, కల్యాణ మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. బద్ది పోచమ్మ, భీమేశ్వరాలయం, నగరేశ్వరాలయాల వద్ద కూడా భక్తుల సందడి నెలకొంది. పట్టణంలోనికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా గురుకులాలు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి కొప్పుల సమాధానం

హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): గురుకులాలు పేద విద్యార్థులకు విద్యను అందించడంలో ఇతర రాష్ట్రాలకు, కేంద్రానికి కూడా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలించిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. వారికి విద్యపై భరోసా కల్పించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో 602 గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నామని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురుకులాలను ఎటువంటి లోటు లేకుండా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యామని, గురుకులాల నిర్వహణకు రూ. 5,719 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయమన సమాధానం ఇచ్చారు. రుక్మాపూర్ లో అద్భుతంగా సైనిక్ స్కూల్ నిర్వహిస్తున్నామని, గతంలో డిగ్రీ స్థాయిలో మహిళలకు రెసిడెన్షియల్ కాలేజీలు లేవు.. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 30 కాలేజీలను ప్రారంభించిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. మన గురుకులాలపై హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యయనం చేయడం గర్వకారణమని ఎంఎల్ఎ హరిప్రియ హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశాయన్నారు. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకే ప్రభుత్వం గురుకులాలను నెలకొల్పినట్లు తెలిపారు. విద్యార్థులకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 602 గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలలను ఎటువంటి లోటు లేకుండా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. వీటి నిర్వహణకు రూ. 5,719కోట్లు ఖర్చుచేసినట్లు చెప్పారు. గతంలో డిగ్రీస్థాయిలో మహిళలకు రెసిడెన్షియల్ కాలేజీలు లేవన్న మంత్రి టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల కోసం 30 కాలేజీలు ప్రారంభించిందన్నారు. బోధనకు సంబంధించి 120 అద్దె భవనాల్లో 54 భవనాలు మంజూరు కాగా ఇప్పటికే 19 భవనాలు దాదాపు నిర్మాణం పూర్తిచేసుకున్నాయన్నారు. 41 భవనాలు ప్రారంభించు కోవడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. భారతదేశంలో మైనార్టీలకు రెసిడెన్షియల్స్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. మన గురుకుల విద్యావిధానాన్ని అసోం, పశ్చిమ బెంగాల్, బిహార్ వంటి ఇతర రాష్ట్రాలు అడాప్ట్ చేసేందుకు ముందుకు వస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలకు, కేంద్రానికి కూడా మన గురుకుల పాఠశాలలు ఆదర్శంగా నిలిచినట్లు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

ఇస్రో ఉపగ్రహ ప్రయోగం వాయిదా

శ్రీహరికోట,మార్చి4(ఆర్ఎన్ఎ): గురువారం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టనున్న జీఐఎస్ఏటీ-1 ఉపగ్రహ ప్రయోగం వాయిదా పడింది. సాంకేతిక కారణాల వల్లే ప్రయోగాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని ఇస్రో ప్రకటించింది. మళ్లీ ప్రయోగం ఎప్పుడు ఉంటుందనే దానిపై తర్వలో నిర్ణయం తీసుకుంటామని ఇస్రో అధికారులు తెలిపారు. భారత్ ప్రయోగించనున్న అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జీఐఎస్ఏటీ-1 అన్న విషయం తెలిసిందే. 2,268 కేజీల బరువున్న ఈ ఉపగ్రహాన్ని జీయో స్టేషనరీ క్షక్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు జీఎస్ఎల్వీ-ఎఫ్10 రాకెట్‌ను ఇస్రో ఎంపిక చేసింది. మార్చి 5 సాయంత్రం 5.43 గంటలకు ప్రయోగం చేపట్టాలని నిర్ణయించింది. కానీ సాంకేతిక అవాంతరాలు ఏర్పడటంతో..ప్రయోగాన్ని వాయిదా వేస్తున్నట్టు ఇస్రో తాజాగా ప్రకటించింది.

చాదర్‌ఘాట్ బ్రిడ్జిపై ఆటో పల్టీ.. మహిళ మృతి

హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోఅర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ఆటో చాదర్ ఘాట్ చిన్న బ్రిడ్జిపైకి రాగానే.. మూడు సార్లు పల్టీలు కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మద్యం మత్తులో ఆటో డ్రైవర్ ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

మెట్రోతో ప్రజారవాణాకు పెద్దపీట

పాతబస్తీకి మెట్రోను విస్తరిస్తాం

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదనలు సిద్ధం

-అసెంబ్లీలో మంత్రి కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): ప్రజారవాణాకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మెట్రో రైళ్లలో ప్రతీ రోజు దాదాపు 4 లక్షల మంది ప్రయాణిస్తున్నారని తెలిపారు. జేవన్నీయూ నుంచి హైటెక్ సిటీ వరకు.. ట్రామ్ లేదా ఇతర రవాణా మార్గాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. అటు, ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు 5 కిలోమీటర్ల కారిడార్ ను చేపడుతామని కేటీఆర్ అన్నారు. ఆ మార్గంలో హెరిటేజ్ భవనాలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నామని అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నగరంలోని పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్ట్‌ను త్వరలోనే పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రి కేటీఆర్ తెలిపారు. పాతబస్తీలో మెట్రో లైన్ కోసం మత సంబంధ ఆస్తుల సేకరణను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూర్తి చేస్తామన్నారు. మెట్రోలో కేంద్రం వాటా 10 శాతమేనన్నారు. అందులో ఇంకా రూ. 250 కోట్లు రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ప్రజా రవాణాలో చాలా సీరియస్‌గా ఉందన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో హైదరాబాద్ అభివృద్ధికి బ్జడెట్‌లో పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అందులో ప్రజా రవాణాకు చాలా పెద్ద పాత్ర ఉండబోతున్నట్లు తెలిపారు.

ఉద్రిక్తంగా మారిన ఎబివిపి అసెంబ్లీ ముట్టడి

నిబంధనలు ఉల్లంఘించి ముట్టడికి యత్నం

లాఠీఛార్జ్‌తో అడ్డుకున్న పోలీసులు

పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

రాష్ట్రంలో నిజాం పాలన సాగుతోందని విద్యార్థుల ఆరోపణ

హైదరాబాద్,మార్చి11(ఆర్ఎన్ఎ): ఏబీవీపీ విద్యార్థుల అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి విద్యార్థులు ముట్టడికి రావడంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. దీంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందర్భంగా పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనలో భాగంగానే విద్యార్థులు అసెంబ్లీలోకి దూసుకుపోయేందుకు ప్రయత్నించారు. దీంతో.. పోలీసులు పబ్లిక్ గార్డెన్, అసెంబ్లీ ఎంట్రన్స్ గేట్లు మూసివేశారు. విద్యార్థులను అడ్డుకున్నారు. విద్యార్థులు తీవ్రంగా నిరసన తెలపడంతో.. అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు లాఠీచార్జ్ చేసి విద్యార్థులను అరెస్ట్ చేశారు. లాఠీ చార్జ్‌లో కొందరు విద్యార్థులకు గాయాలయ్యాయి. మొత్తంగా విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఏబీవీపీ బుధవారం తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తలకు దారితీసింది. టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని డిమాండ్ చేస్తూ విద్యార్థులు పెద్ద సంఖ్యలో మధ్యాహ్నం అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. అసెంబ్లీ గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకొని వెనక్కు నెట్టారు. అయినప్పటికీ ఏబీవీపీ నేతలు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. దీంతో పోలీసులు లాఠీచార్జీ చేసి వారిని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, ఏబీవీపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలంటూ ఏబీవీపీ కార్యకర్తలు అసెంబ్లీని ముట్టడిం చేందుకు ప్రయత్నించారు. అయితే వీరిని సభ వెలుపలే పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు నినాదాలు చేయడంతో పాటు.. వెంటనే వర్శిటీలకు వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని సర్కారు నాశనం చేసిందని విమర్శించారు. 9 యూనివర్సీటీలకు వెంటనే వీసీలను నియమించాలని, ఖాళీగా ఉన్న 50వేల టీచర్ల పోస్టులను, జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేయడం లేదని దాని వల్ల తమకు స్కాలర్ షిప్‌లు రావడం లేదని విద్యార్థులు మీడియాకు చెప్పారు. ఈ డిమాండ్ తీర్చడం కోసమే అంతా కలిసి అసెంబ్లీ ముట్టడికి యత్నించినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలన సాగుతోందని వారు ఆరోపించారు. విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు బాదడం దారుణమని అన్నారు. విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగానే తాము ఆందోళనకు దిగామని విద్యార్థులు తెలిపారు. అసెంబ్లీ గేట్లు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించిన విద్యార్థులను అడ్డుకున్న పోలీ

బాల వికాసం

గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో గల కుంచనపల్లి అరవింద హై స్కూల్ విద్యార్థుల కవితల ఈ వారం..

నిజదేవోభవ...

(జనం కోసం, సమాజహితంకోసం, శ్రమైక జీవనపథాన సాగుతున్న శ్రామికదైవాలకు

రిక్షాకార్మిక నమస్కరించెద నెదలో!

-దోరవేటి
సెల్:9866251679

కం॥ రక్తము చెమటై యిధర
శక్తిగ మారంగ రిక్ష పారథివై, నీ
శక్తిని క్రమగా జూపుచు
చుక్తిని గడిపేవు నీవు పుణ్యనిధీనే!

ఉ॥ బుక్కెడు బువ్వకై బ్రతుకు పోరును సల్పెడి శ్రామికోత్తమా!
ఎక్కడికైన నీరథము నేగును, నాగును మూడు చక్రముల్
చక్కగ నున్నదొక, తగు శక్తి శరీరము నున్నదొక, నీ
పిక్కల బలమ్ము, చాలన ప్రశోభిత, దార్ఢ్యత యున్నదొకయున్.

తే॥ మనుషులనెగాదు యెట్టి సామాన్యలైన
కూరగాయలు, పండ్ల నైవ్వారికైన
మోయుచును లాగుచుందు వహోభమునను
బతుకు భారము వోలె నీ భయము లేక!

ఉ॥ నిన్నటిదాక మానవ లనేకులు నీ రథ వాహనంబునే
అన్నిచు గాగ నెక్కి తిరుగాడిరి; నేడు 'ఆటో' యెక్కుడై
యున్నవి అన్నిచోటుల నహో! ఇది భవ్యమె, భవ్యమేనమో
యన్న! భవత్కృమమ్ము యిపు డంకితమాయెను వస్త్ర సేవకే!

ఉ॥ శ్రమను చెమటచుక్క నమరిన రీతిగా
నిను తయారు జేసె నేమె బ్రహ్మ!
కష్టమునకు గుర్తు కార్మిక వీరుడా!
నీకు సాటి లేరు నిజము సుమ్మ!

కం॥ లక్షల నార్జించుచు నీ
నిశ్శ్రమముగా బ్రతుకు సేయు నిర్లక్ష్యమతుల్
రిక్షాలవద్ద చేరము
తీక్షణముగ చేతు రెంత తేలిక గుణులో!

ఉ॥ పైనకు పైనకున్ చెమట పారగ జేసెదవయ్య నీవు; నీ
పైనల బుట్టిలోన గల పైక మదెంత? గతి సతుత్ దినన్
గ్రాసముకైన దెంత? పిలగాండ్లకు విద్యలకైన దెంత? నీ
చేసిన అప్పు తీర్గ ను

కం॥ నీ రెక్కల బలములతో
నీ రెక్కలు విచ్చుకొని నీ పిల్లలకున్
తీరైన బతుకు నీయగ
పారింతువు భుష్టి నెంత సదుణుడవయా!

ఉ॥ చాయను చన్నుతో గలిపి, చాలియు చాలక పొట్టనింపి, నీ
శ్రేయము పూర్తిజేసు కొర కైంతటి కష్టము జేతువయ్య! ఏ
కేయిదనన ప్రశాంతముగ రిక్షయు, నీవును శాంతి గొందురే?
కొయబలాన్ నీ తనువు కష్టమునున్ ఫలమత్ నిజమ్మనన్.

ఉ॥ గతము మారె, శ్రమల బ్రతమయ్యె నమకొన్న
వస్త్ర సంచయముల కర్థి మీర
తాళు చుంటి రెంత ఆఘవ మెప్పుగా
శ్రమకు ఫలము గలదె చాలినంత?!

కం॥ ఆల్వీ కాలని నెన్న! (* R.P. Colony = రిక్షా పుల్లర్స్ కాలని)
నేర్పున నీయకుల జూపు నేర్పుల వెన్నో!
కార్పొరేటరు వెందరో!
వార్పును రూపిం పేయి మాయల వెన్నో!

సీ॥ సమతావాదము, సామ్యవాదము, ప్రజాసంఘమ్ములున్, చట్టముల్
శ్రమజీవత్వము నెత్తి కెత్తుకొను కార్మ్యస్థానముల్, పార్టిలున్,
శ్రమలన్ జూపి తమంత తా ముగిసి గాపాడంగ కపాడుగా
ని, మిమున్ యన్నత పీఠమందు నిటపన్ నిశ్చంబుగా పొరుగే!?

ఆ॥ చట్టమన్నవాని చుట్టమే యెప్పుడున్
కష్టజీవికేది కనికరంబు?
చెమట రూపునొన్న శ్రమజీవివే నీవు!
దైవరూప మనుచు దండ మిడెద!

మా చక్కని మంగళగిరి

చక్కనైన మా మంగళగిరి
గిరులు ఉన్న ఊరు మా మంగళగిరి
ఆంధ్రుల అమరావతికి
ముఖ ద్వారము మా ఈ అందాల నగరి
చేనేత పరిశ్రమే మా ఊరికి సిరి
ప్రసిద్ధి చెందిన పానకాల స్వామి ఆలయము
పాండవులు ప్రతిష్ఠించిన లక్ష్మీ నరసింహం
చరిత్ర గాంచిన నగరము
స్నేహ శీలురు మా పుర ప్రజలు
అందుకే వారికి నా జైజైలు!

- ఎమ్.యశస్విని
7వ తరగతి

కాలుష్యం

ఉంది కదా మన జీవితం సంతోషం
పెరిగెను పెరిగెను మనలో నిర్లక్ష్యం
అవుతుందిగా వాతావరణం కాలుష్యం
అయ్యిందగా ప్రపంచం వినాశనం
మేమేగా భవిష్యత్తు జ్ఞానులం
కాలుష్యాన్ని ఇక మనం తగ్గిద్దాం
చేసేద్దాం ఇక ఆరోగ్యకరం
ఇది లేకుంటే అవుతుంది
మన జీవితం ఆనందం
ఇకపై ఉందాం అప్రమత్తం.

- జి. సాయిసీత
8వ తరగతి

అనందాన్నిచ్చే పుస్తకాలు

పుస్తకం ఓ పుస్తకం
పిల్లలకి చదువే పుస్తకం
పెద్దలకి గుర్తింపే పుస్తకం
ముసలి వాళ్ళకి ఆలోచనలకి
కారణమే పుస్తకం
పసివారికి ఆనందమే పుస్తకం
నీలో ఉంటాయి ఎన్నో కథలు
వాటిఓఖల ఉంటాయి నీతులు
నీలో ఉంటాయి ఎన్నో కలలు
అది మెప్పించాయి మా మనసులు
నీలో ఉంటాయి ఎన్నో పద్యాలు
అది చెప్తాయి మనుషుల భావాలు
జీవితంలో ఉంటాయి ఎన్నో ఎత్తు పల్లాలు
నువ్వుంటేనే తెలుస్తాయి
మా రాశి ఫలాలు
పెన్నుతో కాని, పెన్సిల్ కాని
రాస్తాము నీ మీద
నీ మీద రాయడం మాకు సరదా.

- పూజిత, హర్షిత
7వ తరగతి

కథలు చదవాలి

ఒక ఊరిలో రాము అనే అబ్బాయి ఉండేవాడు. అతనికి కథలు చదవడం అంటే చాలా ఇష్టం. కాని వాళ్ళ నాన్నకి రాము కథలు చదవడం అంటే ఇష్టం లేదు. ఎప్పుడు ఆ కథలు చదువుతూ సమయం పాడుచేసుకుంటావు అని తిడుతుండేవారు. ఒక రోజు రాము, వాళ్ళ నాన్న కలిసి బజారు వెళ్లారు. అయితే వాళ్ళకి దారిలో ఒక వెయ్యి రూపాయల నోటు దొరికింది. దారిలో వెళ్ళేవాళ్ళెవరో పడేసుకున్నారేమో అని రాము అనుకున్నాడు.

అక్కడ నలుగురు మనుషులు ఉంటే వాళ్ళని అడిగాడు. అందరూ ఆ నోటు తమదేనని అన్నారు. రాము వాళ్ళ నాన్నకి ఏం చేయాలో పాలుపోలేదు. కాని రాము తెలివిగా ఆలోచించి ఇలా అన్నాడు. ఈ నోటుకి చివర్లో ఒక రంగు ఉంది. అది ఏ రంగో సరిగ్గా చెప్పిన వాళ్ళకి ఈ నోటు ఇస్తాను. 'ఆ నలుగురిలో ముగ్గురు తమకి తోచిన రంగు పేరు చెప్పారు. కాని ఒక్కరు మాత్రం నిరాశగా 'నా నోటుకు రంగు అంటలేదు. అది నాది కాదన్నారు'. దాంతో రాము నోటు అతనికి ఇచ్చాడు. రాము వాళ్ళ నాన్న రాముని తన తెలివిని ఎంతో మెచ్చుకున్నాడు. అంత తెలివి నాకు కథల పుస్తకాలు చదవడం వల్లే వచ్చింఇ అని రాము చెప్పాడు. దాంతో రాము వాళ్ళ నాన్న తనని తిట్టడం మానేశాడు.

- శ్రీలక్ష్మి,
9వ తరగతి

తీర్చిదిద్దిన పుస్తకం

పుస్తకము అను నీవు
నాలోకంలోకి వచ్చావు చూడు
అమావాస్య చీకటి వంటి అజ్ఞానం నుండి
పున్నమి వెలుగు వంటి జ్ఞానంలోకి
దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నట్టు
మనసుంటే మార్గం ఉంటుంది అన్నట్టు
విజ్ఞానం, విద్య, వినయం అనే
మహా సముద్రంలో పడవవై
నన్ను నడిపించి, విజయము
అనే నా లక్ష్యానికి నన్ను చేర్చి
గొప్పవాడిగా తీర్చిదిద్దావు.

-జె. స్వామి,
8వ తరగతి

వారం తిండి

సోమవారం సాంబార్ అన్నం తినాలనిపిస్తుంది
మంగళవారం మంచుర్యా తినాలనిపిస్తుంది
బుధవారం బిరియాని తినాలనిపిస్తుంది
గురువారం గుడ్డు తినాలనిపిస్తుంది
శుక్రవారం సమోస తినాలనిపిస్తుంది
శనివారం సేమియ ఆపాయం తినాలనిపిస్తుంది
ఆదివారం అన్ని తినాలనిపిస్తుంది.

-టి. జాహ్నవి
9వ తరగతి

విజ్ఞాన గని

పుస్తకంలో ఉంది జ్ఞానం
మనకు వస్తుంది విజ్ఞానం
పుస్తకంలో ఉంది చదువు
అది తెలుసుకొని నడువు
పుస్తకంలో ఉంది ప్రపంచం
మనలో ఉంది ఉత్తేజం
పుస్తకంలో ఉంది తెలివి తేటల గని
మనకు వస్తుంది భాగ్యాల గని

- ఎ. గేయక,
8వ తరగతి

నా ఆశ-నా ఆశయం

నా ఆశయం
నా ఆశయం
ప్రజలకు ఉపయోగపడడం
నా ఆశయం
సమాజ నిర్మాణంలో భాగం అవ్వడం
నా ఆశయం
అన్యాయాన్ని ప్రశ్నించడం
నా ఆశయం
భావితరాలకు బంగారు భవిష్యత్తునివ్వడం
నా ఆశయం
ప్రపంచ శాంతి కోసం పోరాడడం
నా ఆశయం
అందరి ఆనందం..!

- శ్రీలక్ష్మి
9వ తరగతి

రైతు

నా ఆశ నా ఆశ రైతు అవ్వడం
నా ఆశయం నా ఆశయం కూడా రైతు అవ్వడం
దాని మీద కవిత
రైతు రాజులనరా
రైతులేనిదే రాజ్యం లేదనరా
రైతు దేశానికి వెన్నుముక్క అనరా
రైతు అన్నదాతనరా
దేశప్రగతికి మూలం రైతులనరా
జైకిసాన్ అనరా
కాని ఏమున్నది లాభం
ప్రస్తుత రైతు పరిస్థితి మరిదారుణం
ప్రకృతి ప్రకోపానికి విలవిల లాడుతూ
కరువు కాటకాల కోరల్లో చిక్కుకొని
అధికారుల నిర్లక్ష్యానికి గురువుతూ
అధిక వడ్డీ రెట్లతో సతమతమైపోతూ
కత్తి పురుగు మందులు నకిలి విత్తనాలతో
పంట నష్టాన్నే పొందుతున్న
అన్నదాతే ఆకలి మిగిలింది
దీని మూలం నా ఆశయం
రైతు అవ్వాలని కలిగింది.

- వాలాజి వర్మ
9వ తరగతి

ఎద్దు ఆత్మ కథ

నేను చిన్నప్పటి నుండి మా యజమాని దగ్గరే పెరిగాను. చిన్నప్పటి నాకు మా యజమాని అంటే చాలా ఇష్టం. చిన్నప్పుడు నేను ఇల్లంతా తిరుగుతూ ఆడుకునే వాడిని. నన్ను పట్టుకుని పిల్లలు ఆడుగు ఉండేవారు. నేను మా యజమాని పట్ల చిన్నప్పటి నుండి ఎంతో కృతజ్ఞతతో ఉన్నాను. కాని మా యజమాని నాపై ఇప్పుడు ఎటువంటి దయా చూడం లేదు.

నేను చిన్నప్పుడు ఏ పని చేసేవాణ్ణి కాదు. కాస్త పెద్దవాణ్ణి అయ్యాక పొలంలో దున్నడానికి వెళ్ళేవాణ్ణి. అక్కడ మా యజమానికి ఎన్నో సహాయాలు చేసేవాణ్ణి. మా యజమాని వస్తువులు మోపించాలన్న నాతోనే మోప్పిచేవారు. నాకు ఎంతో బరువైనా మా యజమాని అని గౌరవంతో ఆ బరువంతా మోసేవాణ్ణి.

ఏవైనా దూరపు ప్రయాణాలు చేయాలంటే కనీసం ఆపకుండా 12-13 గంటలు నడిచేవాణ్ణి. కాని ఈ రోజు మా యజమాని నేను పనికిరానని నన్ను కభేళకు తీసుకువెళ్ళండి అని చెప్పిన మాటలు నాకు ఎంతో బాధ కలిగింది. అప్పుడు ఈ విషయాలన్నీ గుర్తుకు వచ్చాయి. ఎంతో బాధ కలిగింది. నాపై కొంచెం కూడా విశ్వాసం, దయా, జాలి లేదు.

ఏది ఏమైనా నేను కూడా మీలాంటి ఒక ప్రాణినే కనుక కాస్త నాపైన కూడా కొంచెం జాలి, దయా చూపించండే?

- యస్. పర్షిత
9వ తరగతి

పుస్తకానికి వందనాలు

చీకటిలో వెలుగువలె
ఎండలో నీడవలె
అజ్ఞానాన్ని విజ్ఞానవంతునిలా మార్చి
సంతోషంలో ఉత్సాహాన్ని ఇచ్చి
దుఃఖంలో ఓదార్పుని ఇచ్చి
అమ్మలా ప్రోత్సాహాన్ని ఇచ్చి
నాన్నలా గుణపాఠాలు నేర్పించి
నన్ను మార్చిన ఈ పుస్తకానికి
పాదాభివందనాలు.

- డి, నీలిమ
8వ తరగతి

చదువుకు ప్రతిరూపం

పుస్తకం ఓ పుస్తకం
నీవే మా లోకం
జ్ఞానాన్ని పెంపొందిస్తావు
ఎన్నో రహస్యాలను తెలుపుతావు
చదువుకి ప్రతి రూపం నీవే
అందరికీ ఉపయోగపడతావు
చెట్టు నుంచి పుట్టావు
ఎన్నో అద్భుతాలు చేసావు
సందేశాలను ఇస్తావు
ఆకర్షణీయతను పెంపొందిస్తావు
ఎన్నో ఆకారాలు మారతావు
నీవే మా జీవితానికి నిదర్శనం
ఆచరిస్తే భావి భవిష్యత్తు బంగారం.

- డి. ఉషశ్రీ
8వ తరగతిత



ఆశయం

జీవితంలో నేను అవ్వాలి లాయర్
నా ఆశయాన్ని నిలబెట్టుకోవాలి!
నా ఆశయం ద్వారా చాలా మంది బ్రతకాలి
అదే నేను ఇచ్చే తీర్పుని బట్టి!
నా తీర్పుకి అందరు కొట్టాలి చప్పట్లు
దానికి నేను అవ్వాలి ఎంతో ఫుల్‌ఫేల్!
నేను ఎప్పుడు పోరాడాలి న్యాయం కోసం
అందరువెదురు చూడాలి నా తీర్పు కోసం!

- కె. లక్ష్మీ ప్రసన్న
7వ తరగతి

నిజాయితీ

చిట్టి కథ

బైరిపురంలో వీరయ్య పేరు మోసిన షావుకారు. అతను కిరాణా వ్యాపారం చేసేవాడు. ఆ వూళ్లో చెప్పుకోదగ్గ ధనికుడిలో బక్కాడతను. వీరయ్య పరమ పిసినారి ఓ రోజు సాయంత్రం కొనడానికి వీరయ్య బజారుకు వెళ్ళాడు. రామయ్య అనే వ్యక్తి మంచి కూరగాయల్ని అమ్ముతాడని ఆ వూళ్ళో అతను నిజాయితీపరుడు కూడా.

రామయ్య దగ్గరికి వెళ్ళాడు. రామయ్య కూరగాయల బుట్టల్ని ముందు పెట్టుకుని కూర్చున్నారు. వాటిలో వంకాయలు బెండకాయలు మొదలైనవి ఉన్నాయి. వీరయ్య వంకాయల్ని కొనడానికి అరగంటసేపు గీచి బేరమాడాడు. తరువాత మంచివి ఎంచుకోవడానికి మరో అరగంట పట్టింది. అలా ఇలా చేసి వీరయ్య తనకి కావలసినవి కూరగాయలు సంచిలో వేసుకొని వెళ్ళసాగారు. అంతలో బాబు తయారికి డబ్బు లివ్వలేదు. అని అడిగాడు. అదేమిటి? నేను రెండు రూపాయలు నీకివ్వలేదు? మరిచిపోయి ఉంటావు గుర్తు తెచ్చుకో అన్నాడు.

బక్క రెండు రూయాలకి గతిలేనివాణ్ని కాను నేను కావాలంటే మరో రెండు రూపాయలిస్తాను తీసుకో అన్నాడు వీరయ్య ఆవేశంగా.

"వద్దులే బాబూ నేను మర్చిపోయి ఉంటా.. నాకు కొంత మతిమరుపు వుంది. మీరు వెళ్ళిరాండి బాబూ!" అన్నాడు రామయ్య.

వీరయ్య సంతోషంగా ఇంటికి వెళ్ళాడు. అప్పుడు అతని చేతికి ఉండవలసిన ఉంగరం లేదు గుండె జారినంతా పని అయింది వీరయ్యకి. అయ్యో ఉంగరం పోయింది అని ఎదుస్తుండగ ఇంతలో రామయ్య వచ్చాడు ఈ ఉంగరం నా కూరగాయల బుట్టలో పడిఉంది మీదేమోనని తీసుకువచ్చా అని చెప్పాడు.

రామయ్య నన్ను క్షమించు. వంకాయలు తీసుకొని ఇవ్వాల్సిన డబ్బులు ఎగనామం పెట్టి నీకు నష్టం చేకూర్చిన నాకు ఉపకారం చేసావు. నీ నిజాయితీ నా కళ్ళు తెరిపించింది నీ రుణం ఎలా వుంచుకోగలను? అంటూ ఇంట్లోకి వెళ్ళి పెట్టెలోని నూరు రూపాయలు బహుమతిగా ఇచ్చాడు.

- ఫయాజ్ భాష
8వ తరగతి

విజ్ఞాన గని

పుస్తకంలో ఉంది జ్ఞానం
మనకు వస్తుంది విజ్ఞానం
పుస్తకంలో ఉంది చదువు
అది తెలుసుకొని నడువు
పుస్తకంలో ఉంది ప్రపంచం
మనలో ఉంది ఉత్తేజం
పుస్తకంలో ఉంది తెలివి తేటల గని
మనకు వస్తుంది భాగ్యాల గని

- ఎ. గేయక,
8వ తరగతి

మా గ్రామ సమస్యలు

మాది గుంటూరు జిల్లా మంగళగిరి మండలంలోని పెద్దవడ్లపూడి గ్రామము. పచ్చని పంట పొలాలతో, గ్రామం నుంచి వెళ్ళే రెండు కాలువలతో విజయవాడ తెనాలి మార్గ మధ్యమంలో ఉన్న అందమైన గ్రామము, సుమారు 15000 మంది ప్రజలు నివసిస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మూడు బ్యాంకులు, రైలేకవ స్టేషన్‌తో విలసిల్తుఊ ఉంటుంది. కాని మా గ్రామంలో కొన్ని సమస్యలు కలవు. ప్రధానమైనది త్రాగునీటి సమస్య పుష్కలంగా ఉన్న భూగర్భజలం కోకోకోలా కంపెని వలన త్రాగటానికి పనికిరాకుండా పోయింది. మరొక సమస్య గ్రామంలో ఇరుకైన రహదారులు ఉన్నాయి. పెరుగుతున్న జనాభాకి అనుకూలంగా రోడ్ల విస్తరణ జరగలేదు. మరొక ప్రధానమైన సమస్య మురుగు నీటి పారుదల వ్యవస్థ లేకపోవడం.

అత్యధిక ఆదాయంగల గ్రామ పంచాయితీ చిత్తశుద్ధితో పని చేస్తే పైన తెలిపిన సమస్యలు తేలికగా పరిష్కరించబడతాయి. గ్రామ విస్తరణకి అపారమైన అవకాశాలు కలుగుతాయి. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించగలుగుతారు.

-ఎం. రాఘవి
7వ తరగతి

ప్లాస్టిక్ భూతం

మా గ్రామంలో చాలా మంది ప్లాస్టిక్ వాడం చాలా ఎక్కువగా ఉంది. అందరూ ఇవి వాడడం వల్ల చాలా కాలుష్యాన్ని కలుషితం చేస్తున్నారు. వీటిని తగలపెట్టడం, నీళ్ళలో వేయడం. మట్టిలో పాతి పెట్టడం ఇలా చాలా కాలుష్యాన్ని వ్యాపిస్తున్నారు. మట్టిలో ప్లాస్టిక్ ఉండడం వల్ల కలుషితం అవుతుంది. చాలా మొక్కలు ఈ ప్లాస్టిక్ భూమిలో ఉండడం వల్ల చాలా చెట్లు పెరగడం లేదు. అలాగే చాలా చెట్లు చనిపోతున్నాయి. వీటిని నీటిలో వేయడం వల్ల నీరు చాలా కలుషితం చేస్తున్నాము.

ఆ గాలిలో ఈ ప్లాస్టిక్ తగలపెట్టింది. వాసన గాలిలో కలిసిపోయి చాలా మంది ఆ వాసన పీల్చి వాళ్ళకి ఆ గాలిలో ఈ ప్లాస్టిక్: తగలపెట్టింది. వాసన గాలిలో కలిసిపోయి చాలా మంది ఆ వాసన పీల్చి వాళ్ళకి చాలా రోగాలు వస్తున్నాయి. మనం ఈ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఎక్కువైతే అంత నష్టపోతాము. మనకి ప్లాస్టిక్ కవర్లు ఇచ్చిన మనం వాడకుండా ఉంటే మనలాగా చాలా మంది ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ఉంటారు. ప్లాస్టిక్ వాడడం వల్ల భూమి కాలుష్యం అవుతుంది. జంతువులకు, పక్షులకు ప్లాస్టిక్ వాడడం వల్ల ఇవి అందరికి హానికరం అవుతుంది. తెలంగాణలో చాలా మంది ప్లాస్టిక్ వాడకాన్ని తెగ్గించారు. మన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇంకా చాలా మంది వాడుతున్నారు. ప్లాస్టిక్ తగ్గిస్తారని తగ్గించాలని నేను కోరుకుంటున్నాను.

-కె. రజని,
7వ తరగతి

ఆహ్వానం
ఉదయ సాహితి
కరీంనగర్
ఆధ్వర్యంలో

ఇష్టపది — డా॥ అడిగొప్పుల సదయ్య
పున్నం మాట — నాగమల్ల పున్నంచందర్
ఇష్టపదులు — దోమల జనార్దన్

గ్రంథాల ఆవిష్కరణ సభ

తేది : 15-03-2020 ఆదివారం ఉ॥ 9.30 గంటలకు
వేదిక : వాగేశ్వరి డిగ్రీ కాలేజి, గీతాభవన్ వెనుక, కరీంనగర్.

ముఖ్య అతిథి, ఆవిష్కర్త :
డా॥ నాళేశ్వరం శంకరం గారు
రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం
సభాధ్యక్షులు :
డా॥ వైరాగ్యం ప్రభాకర్ గారు
అధ్యక్షులు, ఉదయసాహితి.
విశిష్ట అతిథులు :
డా॥ గండ్ర లక్ష్మణరావు గారు — అధ్యక్షులు, సాహితీ గౌతమి
శ్రీ దాస్యం సేనాధిపతి గారు — ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు
గౌరవ అతిథులు :
డా॥ కలువకుంట రామకృష్ణ గారు — ప్రిన్సిపాల్, ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల.
శ్రీ నంది శ్రీనివాస్ గారు — ప్రధాన కార్యదర్శి, అఖిల భారతీయ సాహిత్య పరిషత్, పాఠ్యపుస్తక రచయిత
పుస్తక పరిచయం :
ఇష్టపది - 2 - శ్రీమతి నామని సుజనాదేవి గారు
పున్నం మాట - శ్రీ జి.వి. కృష్ణమూర్తి గారు
ఇష్టపదులు - శ్రీమతి తోట నిర్మలారాణి గారు
బి.ఎన్.ఆర్. శర్మ, ప్రధాన కార్యదర్శి — ఆహ్వానించువారు : — నూజెట్టి రవీంద్రనాథ్, కోశాధికారి

ప్రజయ్ ఇంజనీర్స్ సిండికేట్ లిమిటెడ్
శార్వరి సంవత్సర శుభాకాంక్షలతో...
ఉగాది కవి సమ్మేళనం
వసంతం అంగట్లో అమ్ముడవుతున్న వేళ
పర్యావరణ కాలుష్యం విలయ తాండవం చేస్తున్న వేళ
అచ్చమైన ప్రకృతిలో.. అక్షర యోదుల సమక్షంలో
కవి కోకిలల విభావరి...
తేది : 22 మార్చి, 2020 (ఆదివారం) ఉ॥ 10 నుండి సా॥ 6 గంటల వరకు
స్థలం : ప్రజయ్ వాటర్ ఫ్రంట్, జీనోమ్ వ్యాలీ, శామీర్‌పేట్ రోడ్
"ప్రకృతి, పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు"
అంశాలపై మదిలోని భావాలకు అక్షరరూపం
ఉప్పొంగే కలాలు పాడే శబ్దలయల
కవితా సింఫనీని అందరం విందాం రండి...
అందరం కవితా కోకిలలమై సందడి చేద్దాం పదండి.
చీకోలు సుందరయ్య — కవన వేదిక
అయినంపూడి శ్రీలక్ష్మి — అక్షరయాన్
శ్రీమతి నర్సమ్మ - యశ్వంతరావు ఫౌండేషన్, సికింద్రాబాద్
శ్రీ ఇందూ ఇంజనీరింగ్ కాలేజీ సౌజన్యంలో
ఎల్.బి.నగర్, మలక్‌పేట్, హిమాయత్‌నగర్, ప్యారడైజ్ నుండి
ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించబడుతుంది.
మాతృభాషను అభిమానిద్దాం! తెలుగు సాహిత్యాన్ని ఆస్వాదిద్దాం!!

జాతీయ సాహిత్య పరిషత్ - సిద్ధిపేట
33 వ వార్షికోత్సవ ఆహ్వానము
తేది : 15-03-2020 ఆదివారము రోజున మ॥ గం॥ 3-30 నిలకు
స్థలం : గ్రైప్ క్లబ్, గాంధీ చౌక్ దగ్గర, సిద్ధిపేట.
సభాధ్యక్షులు : శ్రీ ఎన్నవెళ్ళి రాజమౌళి గారు జా.సా.ప. సిద్ధిపేట అధ్యక్షులు.
ముఖ్య అతిథి : ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి గారు అఖిల భారతీయ సాహిత్య పరిషత్ జాతీయ అధ్యక్షులు.
విశిష్ట అతిథి : డా॥ పి. భాస్కర యోగి గారు జా.సా.ప. రాష్ట్ర సంఘటనా కార్యదర్శి.
ఆత్మీయ అతిథులు : శ్రీ పితా చంద్రయ్య గారు జా.సా.ప. రాష్ట్ర ఉపాధ్యక్షులు.
శ్రీ గాజుల రవీందర్ గారు జా.సా.ప. కరీంనగర్ అధ్యక్షులు.
పురస్కారాలు
1. గాదేపల్లి వీరమ్మ - వెంకటయ్య యువ సాహిత్య పురస్కారం — శ్రీ ఆరిమూలం చిరంజీవి గారు (సిద్ధిపేట)
2. తడకమడ్ల సంప్రదాయ సాహిత్య పురస్కారం — డాక్టర్ సలుపాలా సర్వింపక్ష రెడ్డి గారు (హైదరాబాద్)
3. బిఆర్ భారతి - చంద్రయ్య సంప్రదాయ కథా సాహిత్య పురస్కారం — శ్రీ కస్తూరి మురళీ కృష్ణ గారు (నిజామాబాద్)
4. సంటి అనిల్ కుమార్ బాలసాహిత్య పురస్కారం — శ్రీ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి గారు (నల్గొండ)
5. కనపర్తి స్వారక - పద్మావతి పద్యస కవితా పురస్కారం — శ్రీ కటుకోజ్వల మహాపాత్రా వారి గారు (జగిత్యాల)
పుస్తకావిష్కరణలు
1. బంతి చెట్టు - చిరాపేన - బాలసాహిత్యం - శ్రీ బన్న రాజ్ కుమార్ గారు
2. పద్మ సింధూరం - పద్యకావ్యం - శ్రీ పితా చంద్రయ్య గారు
3. కడవి కన్నీరు - నవల - శ్రీ ఎన్నవెళ్ళి రాజమౌళి గారు
4. శకుంతల - నాటకం - శ్రీ సామలేటి లింగమూర్తి గారు
5. పిలుపుకం - బాలసాహిత్యం - శ్రీ బొద్దుల పుండరీకం గారు
పుస్తక సమీక్షకులు
1. శ్రీ వరుకోలు లక్ష్మయ్య గారు జా.సా.ప. ఉపాధ్యక్షులు
2. శ్రీ గంగాపురం శ్రీనివాస్ గారు జా.సా.ప. సభ్యులు
3. శ్రీ కోణం పర్శరాంలు గారు జా.సా.ప. సహాయ కార్యదర్శి
సభా నిర్వహణ : జి. సుధాకర్ గారు జా.సా.ప. ఉపాధ్యక్షులు
సమన్వయ కర్త : బన్న రాజ్ కుమార్ గారు జా.సా.ప. ఆర్థిక కార్యదర్శి
అందరూ ఆహ్వానితులే...
- ఉంగ్రాళ్ల రాజేశం
ప్రధాన కార్యదర్శి, జా.సా.ప. సిద్ధిపేట.

నవ్య సాహితీ సమితి, హైదరాబాద్ (స్థాపితం 1952)
శ్రీ నాగరంజని లలిత సంగీత అకాడమి - నిశ్చింత చారిటబుల్ ట్రస్ట్
సంయుక్తాధ్వర్యంలో
ప్రముఖ సంగీత విద్వాంసులు
డా॥ మహాభాష్యం చిత్తరంజన్
రచించిన
శ్రీ స్కంద రత్నావళి
(సంగీత చిత్తరంజని)
గ్రంథావిష్కరణ సభ
14 మార్చి, 2020 సా॥ 6-00 గం॥కు - సుందరయ్య విజ్ఞాన కేంద్రం, మొదటి అంతస్తు, హైదరాబాద్
గ్రంథావిష్కర్తలు : పూజ్యశ్రీ స్వామి జ్ఞానదాసానంద మహారాజ్, అధ్యక్షులు, రామకృష్ణ మఠం, హైదరాబాద్
ముఖ్యఅతిథి : గౌ॥ జస్టిస్ ఏ. రామలింగేశ్వరరావు, బహుముఖ శ్రేయోమూర్తి, ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు
గౌరవ అతిథి : శ్రీ కామిరెడ్డి శ్రీనివాసులు, పూర్వోన్నత సంపాదకులు, అన్నమయ్య ప్రాజెక్టు, టి.టి.డి.
సభాధ్యక్షులు : డా॥ టి. గౌరీశంకర్, భూతపూర్వ లోక్‌సభ్యులు, తెలుగు విశ్వ విద్యాలయం
గ్రంథ పరిచయం : శ్రీ సుధామ, ప్రముఖ రచయిత
గ్రంథ ప్రచురణకర్త : శ్రీ శ్రీపాద సత్యనారాయణ, పూర్వాధ్యక్షులు, నిశ్చింత చారిటబుల్ ట్రస్ట్
గ్రంథ స్వీకర్త : శ్రీ పసుమర్తి ఉదయ భాస్కర్, బహుముఖ కార్యదక్షులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్
ఆత్మీయ అతిథులు : డా॥ ఆచార్య ఫణీంద్ర, ప్రముఖ నవ్య కవి
శ్రీ భరిడేహాల్ వేంకట భీమారావు, ప్రముఖ చిత్రకారులు
సాహిత్య, సాంస్కృతిక మిత్రులందరికీ ఇదే మా ఆహ్వానం
వి. విజయ కుమార్, అధ్యక్షులు, నవ్య సాహితీ సమితి
శ్రీమతి వందనాదేవి, శ్రీమతి అమృతవల్లి, సమన్వయకర్తలు
డా॥ ఆర్.ఎల్. కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, నవ్య సాహితీ సమితి

నేటినిజం
సాహితీ కిరణాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
గురువారం 12-3-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 హైదరాబాద్ 3

నమ్మలేని నిజాలు

వికట కవి
లెఫ్ట్ రైట్ వేదికతార
గోడపై పిల్లి
మౌఖిక కవి
పదాల జన నేస్తం
కీర్తికి దూరం
తోక తెగింది
సంఘంలో మన లేదా!
వాడిదే కాలం.
పదికి కప్పు
ఫిల్టర్ కాఫీ కవిత్వం
తెలుగు హేల
కుకాకి గోల
తబల 'బ'దుబార
వేదన భారం

- రేడియమ్
9291527757

శ్రీనిజాలు

దాచి పెట్టుకున్న డబ్బు
దోచుకుంటె బ్యాంకు !
వడ్డి లేదు అసలు లేదు
బ్యాంకు లన్ని బొంకు !

నమ్ముకున్న పాపానికి
లేనోనికి పొట్టకొట్టి ,
లావాదేవిలివేనా ?
ఉన్నోనికి కట్టబెట్టి !

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

కవిత రాసాక!

నేను
ఆకాశమంత నిర్మలంగా
నేల తల్లంత ప్రశాంతంగా
సూర్యోదయమంత కొత్తగా ఉంటా!
లోన ఒక విద్యుత్తేజం కదలాడి
సప్త వర్ణాల
ఇంద్ర ధనుస్సును నిర్మిస్తుంది
శరీరం భారాన్ని మోసినట్లు
హృదయం స్పందనల్ని మోయలేదు!
మెలిపెట్టిన దృశ్యాలు
అక్షరాకృతి దాల్చందే
మనసు నిమ్మల పడదు!
కాలగామికి
దూర భారాలు కొత్త గాదు
గమనశీలికి
ఒక బరువు దించుకున్నా
భేతాళుడి శవంలా మరోటి
హృదయానికి వేలాడుతునే ఉంటది!
ఎవరైనా నన్ను
కవిత్వమెప్పుడు రాస్తావని అడిగితే
పావురం
గాయపడ్డప్పుడల్లాని సమాధానం!
గోడలు కూల్చి
వంతెనలు నిర్మిస్తున్న క్రమంలో
నేనెప్పుడూ గాయపడ్డ పావురాన్నే!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి
94402 33261

మనిషిలోపలి రుగ్మతలను రూపుమాపే విహారి 'చేవ్రాలు': డా॥ ఎన్.గోపి

మనిషి లోపలి రుగ్మతలను రూపుమాపే సుప్రసిద్ధకవి, సాహితీవేత్త, విమర్శకుడు విహారి రచించిన దీర్ఘ కవిత గ్రంథం 'చేవ్రాలు' అని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహిత, ప్రఖ్యాత కవి డా॥ ఎన్.గోపి తెలిపారు. అనుభజ్ఞుడైన రచయిత భావితరాలకు శాశ్వత విలువలను అందించేందుకు సృష్టించిన ఈ దీర్ఘ కవిత గ్రంథం నా చిన్నతనంలో లభించి ఉంటే నేనింతకన్నా మరింతగా ఎదిగే వాడినేమోనని గోపి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఎం.ఇ.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో విహారి రచించిన చేవ్రాలు గ్రంథావిష్కరణోత్సవం ఘనంగా జరిగింది. ప్రముఖ సాహితీవేత్త సుధామ సభాధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్తగా డా॥ఎన్.గోపి, విశిష్ట అతిథిగా తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడ హరికృష్ణ, ప్రముఖ రచయిత్రి ఐనంపూడి శ్రీలక్ష్మి, బైస వీణదాస్, ఫౌండేషన్ అధ్యక్షుడు మట్టిగుంట వెంకటరమణ తదిత రులు పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథి డా॥ ఎన్.గోపి తదితర అతిథుల చేతులమీదుగా ప్రముఖ సాహితీవేత్త విహారి రచిం చిన చేవ్రాలు దీర్ఘ కవిత గ్రంథాన్ని ఆవిష్కరించారు. సుధామ అధ్యక్షోపన్యాసంలో ప్రతీవ్యక్తి చక్కని నడవడికలతో నిండిన ప్రయోజ నాత్మకమైన వ్యక్తిత్వంతో ఆదర్శప్రాయంగా మారడానికి అనువైన ఉపకరణం విహారి కలం అందించిన చేవ్రాలు గ్రంథమని, ఈ గ్రంథం వ్యక్తిత్వం-వికాసనం'కు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. అనంతరం మామిడి హరికృష్ణ తదితర అతిథులు ప్రసంగించి రచయిత విహారి దంపతులను సత్కరించారు.

'చేవ్రాలు' గ్రంథావిష్కరణలో బైస వీణాదాస్, ఐనంపూడి శ్రీలక్ష్మి, విహారి, ఆవిష్కర్త డా॥ఎన్.గోపి, సుధామ, మామిడి హరికృష్ణ, మట్టిగుంట వెంకటరమణ



విహారి దంపతులను సత్కరిస్తున్న అతిథులు.

పుస్తక సమీక్ష

ఒకే ఆకాశాన్ని కప్పుకున్న మానవీయ గానం "దండకడియం"

కొత్తకాలం వస్తున్నట్టే కొత్తకవులూ వస్తుంటారు. కొత్త కవులు రావడమే కాదు, కొత్త సరుకుని (వస్తువునీ) తీసుకొస్తుంటారు. నేడు అత్యాధునిక సందర్భంలో వున్నాం. కొత్త కవితావస్తువులు, అభివ్యక్తిరీతులెన్నో తెలుగునేలను తడుతున్నాయి. అయితే పాత పద్ధతైనా కొత్త పద్ధతైనా మనసునీ తడితో నింపడంలో, ఆలోచన రేపడంలో కృతకృత్యం కావాలి. తెలంగాణ ఉద్యమం ఫలితంగా ఎన్నో కలాలు,గళాలు పుట్టాయి. వారంతా ప్రాదేశిక చైతన్యాన్ని వెల్లువజేశారు. రాన్రానూ అది మొనాటనీలో పడిపోగా, దాన్ని ఆలోచించిన నూతనకలాలు తమదైన బాణిని,వాణిని స్థిరపరుచుకున్నారు. వారిలో ఒక విలువైన కవి తగుళ్లగోపాల్ .

ఎన్ గోపి గారు సృష్టించిన నానీల ప్రక్రియ ద్వారా ఈ కవి పరిచయమయ్యాడు. తరువాత "తెలంగాణ" వంటి కవితలతో వచనకవితవైపు మరలాడు. అక్కడ నిలవకుండా మానవీయభావాలతో తనని తాను విస్తృత పరుచుకుని, ఇపుడు "దండకడియం" గా ఆవిష్కరించబడ్డాడు. ఆ సంపుటిలోని మానవీయ భావాల గానాన్ని పరిశీలిద్దాం.

తన వూరిలో మట్టిమనుషులను ప్రేమగా అక్షరమక్షరాన హత్తుకున్నాడు. అక్కడి **"కూలితల్లి"** దగ్గర నుంచి మానవీయక్షణంలో వున్న ప్రతి మనిషినీ కవిత్వపుటల మీదకి చేర్చాడు. తన కళ్ల యెదుట అనాథ ముసలమ్మని చూసీ చలించిపోతాడు. ఆ అనాథకు ఎలాగైనా తోడు పడాలనీ తపించాడు ఇలా..!

"ఆమె కోసం/ఇప్పుడు గుండెకు కన్నీటి తడిని అద్దాలి/అర్ధరాత్రి నిద్రలేపిన/ఆమె దైన్యం బాపడం కోసమైనా/ఓ కవితను మట్టితనంతో రాయాలి/అంతో కొంతకో ఆ కవితను/అమ్ముతా/వచ్చిన చిల్లరను ఆమె దోసిట్లో పోసి/ఆమె పెదాలనుండి ఎగిరిపోయిన చిరునవ్వుని/మళ్లీ అతికిస్తా". ఇలా చెమరింపజేసే బతుకు వ్యథని పోగొట్టాలనీ కవి తపించిన తీరు బాగుంది. ఎవరికైనా బాధల్లో వున్న వాళ్లకు సాయం చేయాలంటే బంధువులే కానక్కరలేదు. మరేంచాలు.. కవిమాటల్లో..

"కలిసినప్పుడల్లా/ఆమె నాయనా అంటది/నేను అమ్మా అని పిలుస్తాను/ఒకే ఆకాశాన్ని కప్పుకున్న వాళ్లం/రేపు ఒకే మట్టిని కప్పుకోవాల్సిన వాళ్లం/ఇంతకన్నా ఏం కావాలి!?/ ఆమెను ఆదుకోవడానికీ".

గోపాల్ కవిత్వం నిండా మనుషులంటే ఎంతో ఆరాటం కనిపిస్తుంది. **"కన్నీటి దారపు కండె"** కవితలో

"ఉడుకుడుకు కూరలు కట్టే చోట/పనికి కుదిరినందుకు/దారపు పోగులమధ్య/కన్నీటిదారమయ్యేవాడిని/వచ్చే పోయే వారికి/కూరలు కట్టిచ్చే పనే అయినా/నలుగురు మనుషులు గుమికూడే దగ్గర/జీతం కుదిరినందుకు/నా పేదరికానికి దండం పెట్టుకునే వాడిని" అంటాడు. తన పేదరికపు వెనకబాటుతనాన్ని మనుషుల మధ్యలో వున్నందుకు మరచిపోయానసడం నిజంగా గొప్పభావన. ఇలా మనుషుల వెంట పడతాడు. **"వరసలు కలుపుకుంటూ/గుండెను అల్లుకుపోయే /ప్రతి మనిషీ ఓ మట్టికుండే".** అని మనిషి పాట పాడతాడు. పల్లెలో కనబడ్డ శ్రమజీవుల వెంట కవిత్వమై నడుస్తాడు.

"సద్దిమూటతో పాటు /ఎండను నెత్తిన కట్టుకుని/బాటపొంటి గొర్లను మర్లేసుకుపోయే/అవ్వజేతికి ముంజేతి కడమై నవ్వుతుంది" గోపాల్ కవిత్వం.

మనుషుల పట్ల ఆర్తిని పలికించడమే చాలా కవితల్లో కనిపిస్తున్నది. **"కష్టజీవులకు ఇరువైపుల నిలిచేవాడే కవి"** అన్నాడు శ్రీశ్రీ. ఆ కష్టజీవులను **"రంగులద్దిన వాక్యాలు"** అన్నాడు. **"చెమటనది"** అని పిలుస్తాడు. నిజానికి ఈ కవి కష్టజీవుల ఇంట్లో పెరిగాడు.తన తల్లి కూడా ఓ **"కూలితల్లి".** తన తండ్రి పుల్లలుకొట్టే పనిమంతుడు. తాను కూడా ఓ పూట పసులకాపరిగా,ఓ పూట బడిలో విద్యార్థిగా పెరిగాడు. పల్లె అనుపానులన్నీ ఎరిగినవాడు. పల్లెలోని "జొన్నరొట్టెల కమ్మదనం" రుచి చూసినవాడు.



అందుకే శ్రమజీవుల పనుల నైపుణ్యాన్ని చాలాచోట్ల కళ్లకు కట్టించాడు. అందుకే మరి

"ఈ మట్టిలో పుట్టినందుకే కాదు/కూలితల్లి కడుపులో పుట్టినందుకు/మట్టి వాసనలతో నేను" అని ప్రకటించగలిగాడు.

నేటి మనిషి తోటి మనిషిని మనసారా తడుముకోవడం మానేశారు. ఆగి ఓ చోట కుదురుగా మాట్లాడుకోవడమూ మానేశారు. అందుకే కవి భోజనం చేసేటపుడైనా మనుషులు ''మాటలపావురాలై'' ముచ్చటించుకొమ్మన్నాడు.అలాగే **"గుండె చెలిమెలో/ఎపుడూ ఇన్ని కన్నీటిబొట్లు ఉంటే చాలు"** అని ఆశపడతాడు. ఇవాళ మనిషికి ఆనాటి మనిషికీ చాలా తేడావుంది. ఆనాటి మనిషివైభవాన్ని పాడుతూ **"అనంగనంగ"** కవితలో ఇలా వ్యక్తమవతాడు.

"కడుపులో ఏ విషం దాచుకోకుండా/బతికినన్నాళ్లూ/సంజీవని మొక్కలా బతికేటోడు". ఈ వాక్యాలు మనిషిలోని అమృతగుణాన్ని పాడాయి.గోపాల్ కవితల్లో ఏ వాక్యాన్ని పట్టుకున్నా అది విలువైన మనిషితనం వైపే నిలబడుతుంది.

అనిఫా మరణంపట్ల స్పందించినా, వెలిమామిడి కవితలో అంటరానితనాన్ని ఖండించినా, తన దగ్గర చదివిన విద్యార్థి ఆత్మహత్యకు చలించినా, తన మిత్రుడు అమ్మలేని తనాన్ని చిత్రించినా ఏది ఏది ఎత్తుకున్నా,అది చివరకు మానవీయతాగమ్యానికే చేరుతుంది. ఆఖరకు నాన్నగొడ్డలి, ఈతసాప వంటి వస్తువుల్లోనూ మానవీయ చలనశీలతను చూపించాడు.

కవిత్వాన్ని హృదయసంబంధిగా ఆకట్టుకునేలా రాయడమే గాదు. కవిత్వనిర్మాణ శిల్పంలోని పనితనాన్ని అన్వయించాడు. మెటాఫర్లూ, సిమిలీలు వంటి అలంకారాలతో పాటు నిసర్గ రమణీయమైన సహజ వాక్యాన్ని కవిత్వంగా మెరుపుజేశాడు. అందుకే ముందు మాట రాసిన కె. శివారెడ్డి గారు గోపాల్ కవి త్వాన్ని **"మేలిమిగింజ"** అన్నారు. మానవత్వం మంటగలుస్తోన్న రోజుల్లో పల్లెతనాన్ని, మనిషి తనాన్ని, మానవత్వాన్ని ముప్పేటల కవిత్వహా రంగా కూర్చిన గోపాల్ కి అభినందనలు.

ప్రతులకు:నవ తెలంగాణ,
నవచేతన బుక్ స్టాలల్లో లభ్యం
సెల్: 9505056316
పేజీలు:164
వెల:150

-మెట్టా నాగేశ్వరరావు
సెల్: 9951085760

ఆహ్వానం
గుర్రాల రమణమ్మ స్మారక సాహితీ అవార్డులసభ-2020
గుర్రాల రమణయ్య జి.ఆర్.ట్రస్ట్ ఆధ్వర్యాన జరుగు కార్యక్రమం

శ్రీమతి గుర్రాల రమణమ్మ

అవార్డుల గ్రహీతలు
శ్రీ రాపపాలెం చంద్రశేఖర రెడ్డి
అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం.
శ్రీ రావి రంగారావు, ప్రముఖ కవి, గుంటూరు.
శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
జి.వి.ఆర్. ఆరాధన సమితి అధ్యక్షులు, హైదరాబాద్.
శ్రీ బైస దేవదాస్, నేటినిజం సంపాదకులు, హైదరాబాద్.
డా॥ యస్. గురుప్రసాద్, M.D.D.M. కార్డియాలజిస్ట్, చెన్నై.
డా॥ షేక్ మస్తాన్ బాషా
M.S. ఆర్థో, అసిస్టెంట్ ప్రొఫెసర్, A.C.S.R. Medical College, Nellore.
డా॥ జి. మురళీధర్, ప్రముఖ మానసిక వైద్యులు, నెల్లూరు.
శ్రీ కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి
ప్రముఖ కవి, చిత్రకారుడు, కనిగిరి.
శ్రీ కోసూరి రత్నం, సంపాదకులు,
విశాలాక్షి సాహిత్యమాసపత్రిక, నెల్లూరు.
శ్రీమతి యం.బి.డి. శ్యామల
ఆం.ప్ర. సాంఘీక సంక్షేమ గురుకులం, తాడికొండ, గుంటూరు జిల్లా.
శ్రీమతి మందరపు హైమావతి
ప్రముఖ కవయిత్రి, విజయవాడ
శ్రీ శాంతిక్రిష్ణ, ప్రముఖ విశ్లేషకులు, కవయిత్రి, నెల్లూరు.

తేది 15-3-2020
ఆదివారం
సమయం :
ఉదయం 10 గం॥లకు
వేదిక :
ఐ.యం.ఎ. హాలు
నెల్లూరు.

అందరూ ఆహ్వానితులే

డాక్టర్ జి. మురళీధర్ - స్మితి
కార్యదర్శి
ప్రముఖ మానసిక వైద్యులు, నెల్లూరు.
సెల్: 9866125869

గుర్రాల రమణయ్య
అధ్యక్షులు
జి.ఆర్.ట్రస్ట్, నెల్లూరు.
సెల్: 9963921943

ఆహ్వానించువారు :
డా॥ జి. మురళీధర్ - స్మితి జి. ప్రభాకర్ - జ్యోతి
గాదిరాజు భాస్కర్ - అరుణ గురిజాల సురేష్ - సుజన

శార్వర్గీత

ఆదివి నీవే
తెలుగువారి ఉగాదివి నీవమ్మా
ఆదికి అనాదికి
పునాదివి నీవేనమ్మా

నూతన వత్సరంలోన
నూతనోత్తేజాన్ని నింపి
నవభావము, సమభావము
చాటి చెప్పు ఉగాది

శిశిరంలో శిథిలమైన
చెట్లను చిగురింపజేయ
వొయ్యారముగా వచ్చేనదిగో
వసుధకు వాసంత లక్ష్మి

కొమ్మమీది కోయిలమ్మ
కూసెను కమ్మ కమ్మగా
పూతతోడ మోదుగమ్మ
లేత లేలేత నవ్వులు నవ్వెను.

ఏడు గుఱ్ఱాల రథము
యజమాని రాకతో
పచ్చని తోరణాల తోడ
పల్లె గుమ్మాలన్ని మెరిసెను.

అంతర్గ శత్రువులను
ఆరు రుచులు పోగొట్టునని
కొత్త కుండలోని పచ్చడి
సుతిమెత్తంగా విన్నవించెను.

ఎవరికి వారే ఉంటె
ఏమీ సాధించలేమని
గోదుమ, శనగ, శర్కరుల
భక్ష్యాలు బోధించెను.

సాయంకాలం కోవెలలో
పంచాంగ శ్రవణ సందడి
రాశీఫలాలు తెలుసుకొని
వాసిగ బతకమన్న ఉగాది

వికారిలో జరిగినట్టి
వికారాల పోగొట్టి
శార్వరీ పట్టు బట్టి
సౌఖ్యాలను పంచిపెట్టు!

- డా॥ కూర్మాచలం శంకరస్వామి
సెల్: 7702435110

నిజం! " శార్వరి ఇజం" ఇది!

సీ॥ అత్తవారింటిలో అప్పుడే అడుగు మో
పెడి క్రొత్త కోడలు పిల్లవోలె
పలు సమస్యల ప్రశ్న పత్రమున్ మన కిడ
చేరు పరీక్షాధికారి వోలె
కించిత్తుగ ప్రపంచ పంచాంగముల గుట్టు
విప్పు వచ్చెడు శాస్త్రవేత్తవోలె
కష్ట "కరోనా"న కాగెడి ప్రజఁబరా
మర్శించు ఒక పెద్ద మనిషి వోలె
రసము చిందింప నెత్తు కలమ్మువోలె
హృదయమును దోచసిద్ధమౌ ఉదయము వలె
వికృతియు-విరోధియును లేని ప్రకృతితోడ
రాగదే! ఓ ఉగాది! సుస్వాగతంబు!!
తే.గీ॥ చీకటి యె పో! అసత్యమ్ము లోకమందు
ముత్యముల వెన్నెలదోయి! సత్యమెపుడు
ఎన్నో రుచి కళలకు ప్రోది-ఈ ఉగాది
నిజము- చిత్రమౌ- "శార్వరి-ఇజము" ఇద్ది!!

- డా॥రామడుగు వెంకటేశ్వర శర్మ
సెల్: 9866944287

ఆహ్వానము
మధురపద్యాలు
జక్కాపూర్ బడిపిల్లల కవితలు
పుస్తకావిష్కరణ సభ



తేది : 12-03-2020 గురువారం, ఉ॥గం॥ 11-30 ని॥ లకు
వేదిక : జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, జక్కాపూర్.

సభాధ్యక్షులు : శ్రీ రాళ్ళబండి వధ్యయ్య గారు
ప్రధానోపాధ్యాయులు, జి.వ.ఉ.పా. జక్కాపూర్
ముఖ్య అతిథి (ఆవిష్కర్త): శ్రీ బైస దేవదాస్ గారు
సంపాదకులు, నేటినిజం దినపత్రిక
విశిష్ట అతిథులు : శ్రీ దుర్గం వర్మరాములు గారు గ్రామ సర్పంచ్ జక్కాపూర్
: శ్రీ మాడుగుల మురళీధరశర్మ గారు
యం.పి.డి.ఓ., నారాయణరావుపేట
గౌరవ అతిథులు : శ్రీ కొమురవెల్లి అంజయ్య గారు
సభ్యులు, తెలంగాణ మీడియా అకాడమి
: శ్రీ కలకుంట్ల రంగాచారి గారు
అధ్యక్షులు, TUWJ సిద్దిపేట జిల్లా
శ్రీ సత్తు యాదవరెడ్డి గారు MEO, నారాయణరావుపేట
తొలిప్రతి స్వీకర్త : శ్రీ తోట మధుసూదన్ గారు పుస్తక వదాన్యులు
ఆత్మీయ అతిథులు: శ్రీ గోపాలపురం భాషుచందర్ గారు MPTC జక్కాపూర్
శ్రీ పల్లె కనకాంబరం గారు ఉప సర్పంచ్, జక్కాపూర్
శ్రీ కోడి రమేష్ గారు SMC చైర్మన్
శ్రీ ముదిగంటి రవీందర్ రెడ్డి గారు గణిత ఉపాధ్యాయులు
సభాసమన్వయం : శ్రీ బైతి దుర్గయ్య గారు సంపాదకులు, మధురపద్యాలు
ఆహ్వానించువారు :
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, SMC & విద్యార్థులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జక్కాపూర్,
మం॥ నారాయణరావుపేట, జి॥ సిద్దిపేట. (తెలంగాణ)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ "నజరానా"

పరిచయం :

పితృస్వామ్య ప్రవర్తన సమాజంలో యుగాల నుండి విస్తృతంగా వ్యాపించింది, స్త్రీలు సమాజం మరియు కుటుంబం పట్ల భయపడేలా చేసింది, ఇది వారి విశ్వాసాన్ని రద్దు చేస్తుంది మరియు నిర్ణయం తీసుకోవటానికి దూరంగా ఉంచుతుంది. ఈ విధంగా స్త్రీలు లింగం కారణంగా జీవితంలో ప్రతి దశలో ఆధిపత్యం చెలాయించ బడతారు. మహిళా సాధికారత వ్యక్తిగత, సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు అన్ని న్యాయ రంగాలలో మహిళలకు హక్కును ఇస్తోంది. లింగ సమానత్వం కొనసాగించబడాలి, ఇది దేశాన్ని ఉన్నత స్థాయి అభివృద్ధికి మరియు విజయానికి దారి తీస్తుంది. మన దేశంలో 50% కన్నా ఎక్కువ స్త్రీ జనాభా ఉంటున్నట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. దేశం మరియు సమాజం యొక్క అభివృద్ధికి సాధ్యమైన ప్రతి విధంగా మహిళా సాధికారత చాలా ముఖ్యమైనది. స్త్రీలు పురుషులతో సమాన హక్కులతో పుడతారు. పురుషులు మరియు మహిళలు మన సమాజాన్ని ఏర్పరుస్తారు మరియు సమతుల్యతను కాపాడుకోవటానికి ఇద్దరూ బలంగా మరియు సమర్థంగా ఉండాలి.. మహిళా సాధికారత స్త్రీలు ఇలాంటి సమస్యలకు బలైపోయే అవకాశం తక్కువ. వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు, వారు కోరుకున్న వృత్తిని కొనసాగిస్తారు మరియు విద్య మరియు ఆరోగ్యం యొక్క ప్రాథమిక మానవ హక్కులను కలిగి ఉంటారు. మహిళా సాధికారత అనేది తమను తాము నిర్ణయించే సామర్థ్యాన్ని కలిగి ఉండటానికి శక్తివంతమైన మహిళలను సూచిస్తుంది. మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలు, అనగా మహిళా సాధికారత మరియు లింగ సమానత్వాన్ని వేగవంతం చేయడానికి చర్యలకు పిలుపునిచ్చేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు.

మొట్టమొదటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం 1911 లో మార్చి 19 న డెన్మార్క్‌లోని కోపెన్‌హాగన్‌లో జరుపుకున్నారు, ముఖ్యంగా మహిళల హక్కుల గురించి పదిలక్షల మంది మద్దతు ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సంస్థ జనరల్ అసెంబ్లీ మహిళల హక్కులు మరియు అంతర్జాతీయ శాంతి కోసం 1977 మార్చి 8 న ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది.

మహిళా సాధికారత :

ఆ నాటి నుండి నేటికి, గత శతాబ్దాలతో పోల్చినప్పుడు, ఈ రోజుల్లో మహిళలు ఎక్కువ అక్షరాస్యులు, విద్యావంతులు, ఉద్యోగం మరియు నాయకత్వం వహించడానికి ముందుకు పోతున్నారు.. మహిళలు సాంఘిక జీవితంలో మరియు రాజకీయ రంగంలో అభివృద్ధి మరియు సమూల మార్పులకు దోహదపడే విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రభావ సాధికారతకు, ఏదైనా చేయటానికి అధికారం మరియు శక్తి ఇవ్వబడుతోంది, బలంగా మరియు నమ్మకంగా మారడం, ఒకరి హక్కులు మరియు హక్కుల గురించి తెలుసుకోవడం మరియు ఒకరి జీవితాన్ని మరింత అర్థవంతమైన మరియు నెరవేర్చగల మార్గంలో నియంత్రించే సామర్థ్యం కలిగి ఉండటం. మహిళలు తాము వ్యక్తులు అని గుర్తించడానికి, కుటుంబానికి, పని ప్రదేశంలో మరియు సమాజంలో చురుకైన మద్దతు ఇవ్వడానికి గుర్తించబడింది మరియు 2001 జాతీయ జనాభా లెక్కల డేటా విడుదలైన తరువాత ఇది మరింత తీవ్రతరం అయ్యింది. ఆడపిల్లలు మరియు అబ్బాయిల పుట్టుక మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించడానికి, భారత ప్రభుత్వం బేటి బచావో బేటి పఢావోను ప్రోత్సహించడానికి ఒక చొరవ తీసుకుంది మరియు 'గర్ల్ చైల్డ్ సేవ్' ను ప్రోత్సహించడానికి మరియు 'గర్ల్ చైల్డ్ ను విద్యావంతులను చేయడానికి' అనేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జనవరి 2015 నుండి. ఈ ప్రచారానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుండి మద్దతు లభించింది.ఇంతటి ప్రోత్సాహం కలిగి ముందుకుపోవడానికి ఇంకా ఏదో ఆటంకం, పురుషులలో స్త్రీ పట్ల దృష్టిని మనో వికారం కలిగించే దృష్టిని మర్చలేకపోవడం. అనేకానేక చోట్ల రేప్ చేసి చంపేయడం, కాల్చి పారేయడం. కళ్ళు అయిన తెరవని పసి కందుని సైతం వదలని మానవ మృగాలు ఇబ్బంది పెడుతూ సభ్య సమాజం తల దించుకునేలా చేస్తున్న తార్కాణాలు కోకొల్లలు టి.వి.చానెల్స్లో ప్రతి నిత్యం కళ్ళెదుట కనిపిస్తూనే ఉన్నాయి.మొన్నటి షాద్ నగర్, తెలంగాణా రాష్ట్రంలో జరిగిన దిశని రేప్ చేసి కాల్చి పారేసిన ఆగంతుకుల కిరాతకం ఆ దుర్గటనల నేపథ్యం, దిశ కుటుంబానికి ఆసరాగా దేశం మొత్తం కదిలివచ్చిన సంఘటన, రాష్ట్ర ప్రభుత్వం కిరాతకులను హతమార్చే విధంగా తగిన చర్యలు చేపట్టడంతో యావత్తూ భారతావని హర్షించడం గమనార్హం.

భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. భారత ప్రభుత్వం మహిళల సమస్యలను మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు వారి సహకారాన్ని గుర్తించింది. భారతదేశంలో మహిళలకు అందుబాటులో ఉన్న మహిళా సాధికారత కార్యక్రమాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

మహిలా-ఇ-హాట్: ఇది మహిళా పారిశ్రామికవేత్తలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జి) మరియు ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జిఓ) లకు మద్దతుగా మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రత్యక్ష ఆన్‌లైన్ మార్కెటింగ్ వేదిక. . 'డిజిటల్ ఇండియా' చొరవలో ఇది ఒక భాగం. మహిళలు తమ పనిని విస్తృత మార్కెట్‌లో ప్రదర్శించడానికి www.mahilaehaat-rmk.gov.in

ని మరియు పరపతి సాంకేతిక పరిజ్ఞానంలో తమను తాము నమోదు చేసుకోవచ్చు.

"బేటి బచావో", "బేటి పడావో "

ఇది ఆడ భ్రూణహత్యల నిర్మూలన మరియు భారతీయ యువతుల కోసం ఉద్దేశించిన సంక్షేమ సేవలపై అవగాహన పెంచడం లక్ష్యంగా చేసిన సామాజిక ప్రచారం. "సేవ్ ది గర్ల్ చైల్డ్" ఉద్యమం 22 జనవరి 2015 న ప్రారంభించబడింది, ఇది మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తుంది. బేటీ బచావో, బేటి పఢావో - ప్రారంభ నిధుల రూ .100 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇది ప్రధానంగా ఉత్తరాఖండ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, ?ల్లీ మరియు హర్యానాలోని క్లస్టర్‌లను లక్ష్యంగా చేసుకుంది. భారతదేశంలో, 0 - 6 సంవత్సరాల వయస్సులో పిల్లల లింగ నిష్పత్తి 1000 మంది అబ్బాయిలకు 931 మంది బాలికలుగా ఉంది మరియు ఇది 2011 లో ప్రతి 1000 మంది అబ్బాయిలకు 918 మంది బాలికలకు పడిపోయింది. భారతదేశంలో సెక్స్ - సెలెక్టివ్ అబార్షన్ లేదా ఆడ భ్రూణహత్యలు పదునైనవి దేశంలోని కొన్ని రాష్ట్రాల్లోని అబ్బాయిలకు భిన్నంగా జన్మించిన బాలికల నిష్పత్తిలో క్షీణత. బాలల లింగ నిష్పత్తిలో విస్తృత అంతరం 1991 లో జాతీయ జనాభా లెక్కల డేటా విడుదలైనప్పుడు గుర్తించబడింది మరియు 2001 జాతీయ జనాభా లెక్కల డేటా విడుదలైన తరువాత ఇది మరింత తీవ్రతరం అయ్యింది. ఆడపిల్లలు మరియు అబ్బాయిల పుట్టుక మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించడానికి, భారత ప్రభుత్వం బేటి బచావో బేటి పఢావోను ప్రోత్సహించడానికి ఒక చొరవ తీసుకుంది మరియు 'గర్ల్ చైల్డ్ సేవ్' ను ప్రోత్సహించడానికి మరియు 'గర్ల్ చైల్డ్ ను విద్యావంతులను చేయడానికి' అనేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జనవరి 2015 నుండి. ఈ ప్రచారానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుండి మద్దతు లభించింది.

ఐ యామ్ జనరేషన్ ఈక్వాలిటీ :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2020 యొక్క థీమ్ "ఐ యామ్ జనరేషన్ ఈక్వాలిటీ రియలైజింగ్ ఉమెన్స్ రైట్స్". ఇది సామూహిక వ్యక్తిత్వాన్ని సూచిస్తుంది, అనగా, సమిష్టి చర్యతో మరియు ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు మరింత శ్రావ్యంగా ఉండే లింగ సమానత్వ ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యంతో భాగస్వామ్య బాధ్యతతో. ఒక EQUAL WORLD అనేది ప్రారంభించబడిన ప్రపంచం.

మహిళాశక్తికి నజరానా :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరగబోతుండగా సుప్రీంకోర్టు చరిత్రాత్మకమైన తీర్పు వెలువరించింది. మహిళల శారీరక పరిస్థితులను సాకుగా చూపి లేదా సామాజిక నియమాలను కారణాలుగా చూపి సైన్యంలో వారిపట్ల వివక్ష అమలు చేయడం తగదని స్పష్టం చేసింది. పురుషులతో సమానంగా వారికి కూడా అన్ని బాధ్యతలనూ అప్పగించాలన్న తొమ్మిదేళ్లనాటి ఢిల్లీ హైకోర్టు తీర్పును రాజ్యాంగం ప్రకారం పౌరులందరూ సమానమేనని, వారికి సమానావకాశాలు లభించి తీరాల్సిందేనని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చాక వైమానిక దళం దాన్ని శిరసావహించింది. కానీ నావికాదళం, సైన్యం తమ తప్పు సరిదిద్దుకోలేదు. సైన్యమైతే బాహాటంగా వ్యతిరేకించింది. అప్పట్లో శాశ్వత ప్రాతిపదికన తీసుకోవాల్సిన మహిళా అధికారులు 40మందికి మొండిచేయి చూపింది. దీనిపై వారు మళ్లీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాల్సివచ్చింది. మరోపక్క ఈ తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్రం సుప్రీంకోర్టుకెక్కింది. తాజా తీర్పు ఢిల్లీ హైకోర్టు తీర్పునే ధ్రువీకరించింది. సమానత్వానికి పూచీపడుతున్న రాజ్యాంగంలోని 14వ అధికరణకు భిన్నంగా వ్యవహరించడం తగదని తాజా తీర్పు ప్రభుత్వానికి స్పష్టం చేసింది. సైన్యంలో వున్నవారు ఎవరైనా తగిన శక్తిసామర్థ్యాలు కలిగివున్నారో లేదో, లక్ష్యాలను పరిపూర్తి చేయగలుగుతున్నారో లేదో చూడాలి. ఈ అంశాల్లో మహిళల పనితీరు సంతృప్తికరంగా లేదనుకుంటే ఆ సమాచారాన్ని న్యాయస్థానం ముందుంచాలి. కార్గిల్ యుద్ధ సమయంలో పాకిస్తాన్ సైన్యం దాడులకు దిగినప్పుడు మహిళా సైనికులు ఎక్కడా వెరవలేదు. తక్షణ స్పందనలో పురుష సైనికులకు వారెక్కడా తీసిపోలేదు. సుశిక్షిత సైనికులు తమకు ఆదేశాలిచ్చే అధికారిలో తగిన శక్తిసామర్థ్యాలున్నాయా లేదా, చిత్తశుద్ధి ఉందా లేదా అని చూస్తారు తప్ప ఆడా మగా అని చూడరు. పోలీసు శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులే ఇందుకు నిదర్శనం. ఆ శాఖలో ఎందరో ఐపీఎస్ అధికారిణులు, ఇతర మహిళా అధికారులు విధి నిర్వహణలో అద్భుతమైన శక్తిసామర్థ్యాలు ప్రదర్శిస్తున్నారు. సంక్షోభాలు, ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు సిబ్బందిని మెరుగ్గా నడిపిస్తున్నారు. ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. సైన్యంలో అది సాధ్యం కాదని చెప్పడం పురుషాధిపత్య ధోరణులను ప్రోత్సహించడమే అవుతుంది.

ముగింపు :

తాజా తీర్పు పర్యవసానంగా మహిళలు కల్నల్ స్థాయికి, అక్కడినుంచి బ్రిగేడియర్, మేజర్ వగైరా స్థాయిలకు చేరుకుంటారు. జర్మనీ, నార్వే, అమెరికా వంటి దేశాలు మహిళలను యుద్ధాల్లో కూడా భాగస్వాములను చేస్తున్నాయి. ఏదేమైనా ఈ తీర్పు చరిత్రాత్మకమైనది. భవిష్యత్తులో మహిళల రణరంగ ప్రవేశానికి సైతం ఇది బాటలు పరుస్తుందనడటంలో సందేహం లేదు.

-శారద శృంగేరి
సెల్: 9490261119

ఆడజన్మ

ఓ ఆడజన్మ
నీదికాదు పాడుజన్మ
నీ నుండి వచ్చేది
నూతన జన్మ !!

అందానికి రూపము
నీవుచేయవు పాపము
పరిస్థితుల ప్రభావము
అదే నీకు శాపము !!

కొలిమిలా మండు
సమస్యలను చెండాడు
పిరికితనం వదిలి
ధైర్యాన్ని ముద్దాడు !!

అలసి పోకెన్నడు
సొలసి పోకెన్నడు
భయపడి ఇలలో
బ్రతుక కెన్నడు !!

మెత్తని నీ చేతులు
ఒదలాలి భీతులు
హంతకుల మట్టుబెట్టుటకు
తీయాలి గోతులు !!

శాంతి స్వరూపివి
సత్యమునకు దాసివి
పురుషుడి ఆదిపత్యానికి
తలొగ్గిన విగతజీవివి !!

ప్రేమలోన ధరిత్రివి
శక్తిలోన త్రినేత్రివి
కుటుంబం కోసం
ప్రాణాలర్పించే త్యాగమూర్తివి !!

-తాండ్ర చిరంజీవి
9959180762.

తస్మాత్ జాగ్రత్త!

ఒకనాడు
అంటరాని
తనం నేరం
ఈనాడు
అంటించుకుంటే
ఘోరం

జన సాంద్రత
అపరిశుభ్రత
పరిశ్రమల కాలుష్యం

ప్రపంచాన్నే
వణికిస్తున్న
తాజాగా
కరోనా వైరస్

ఏటా ఏదో
ఒక పేరుతో
వైరస్ ,
ప్రాణాంతకం

- యెల్ది సుదర్శన్ పద్మశాలి
సెల్: 9892411067

తాడు !!??

తాడు --
బట్టలు ఆరడానికి గాలి గాలిగా ఊగుతూ
దండెం ఔతుంది !

తాడు ---
సాహసికి పర్వత శిఖరాల అధిరోహణకు
ఉడుంపట్టులా ముడులు ముడులుగా
నిచ్చెన ఔతుంది

తాడు ---
పాప తల పై నుండి పాదాల కిందకు
దూకుతూ దూకిస్తూ పందెం ఆటై
మైదానంలో గెలిపిస్తుంది !

తాడు ---
సుయ్యి సుయ్యి శబ్దాలతో
కవ్వం చుట్టు చుట్టుకుని తిరుగుతూ
పెరుగులోంచి చిలికి చిలికి వెన్నను తీస్తూ
క్షీర సాగర మథనం కథను చెపుతుంది !

తాడు ---
లావు లావుగా కీచకుల మెడకు చుట్టుకుని
శిక్షగా తెగని ఊరితాడై న్యాయ దేవతకు
జనంతో చప్పట్లు కొట్టిస్తుంది !

తాడు
పేరుకే కాదు
పేనుకుని పేనుకుని
పేరుకు వచ్చే ఎన్నో పనులు చేస్తుంది
తెగని చరిత్ర ఔతుంది !

- కందాళై రాఘవాచార్య
9908612007

ఆమె!

తన రక్త మాంసాలను నాకు పంచి
నన్ను ఈ లోకానికి పరిచయం చేసిన
అమృతమూర్తి!
నిద్రరాని వేళ అనుభవసారాన్ని రంగరించి
కథల పల్లకిలో ఊరేగించిన పంచకళ్యాణి!
నాలోని అజ్ఞాన తిమిరాలను చీల్చేందుకు
అక్షర దీపాలు వెలిగించిన విజ్ఞానజ్యోతి!
అనురాగానికి అనుబంధానికి
అర్థం తెలిపిన నా తోబుట్టువు!
నాలో నిద్రాణమైయున్న
కవనశక్తిని తట్టిలేపిన స్నేహశీలి!
ఒంటరి పయనంలో జంటగా చేరిన
నా జీవిత భాగస్వామి!
సుప్తచేతనావస్థలోనున్న నా కలానికి
కొత్త ఊపిరులూదిన ఆత్మీయ నేస్తం!
మునిమాపువేళ గుమ్మంలోకి ఎదురొచ్చి
లేతనవ్వుల పువ్వులతో
స్వాగతించే పూబోణి!
నా జీవితపు ప్రతి మలుపులో
ఆమె లేనిదే నేనులేను!
ఆమె లేక మనలేను!!
(మహిళా దినోత్సవం సందర్భంగా)

-సిరా (సింగారపు రాజయ్య)
9945744332

అమ్మ నానీలు

అమ్మతో జాతర్లో
దిగిన ఫోటో
జ్ఞాపకాల మ్యూజియంలో
అపురూపం

ఆడుతుంటే
కాలికి గాయం
అమ్మ కంట్లోంచి
రక్త కన్నీరు

జీవితాలను
మైదానం చేసిన అమ్మకు
మనసుల్లో కొంచెం
జాగయినా మిగల్లేదు

పచ్చని పంటకు
సోకిన తెగులు
అమ్మకూ రైతుకూ
కడుపుకోతనే

అమ్మ గర్భమూ
అద్దెకు దొరుకు
అమ్మతనమై పోయె
అంగడి సరుకు!

-వెన్నెల సత్యం
9440032210

ఇష్టం

తారలు మెరవడం
గగనానికి ఇష్టం
చినుకులు రాలడం
భువనానికి ఇష్టం
గాలులు వీచడం
ప్రకృతికి ఇష్టం
కోయిలలు కూయడం
వసంతానికి ఇష్టం
పువ్వులు పూయడం
తుమ్మెదలకి ఇష్టం
నీలా నువ్వందడం
నాకెంతో ఇష్టం
నాలా నేనుండడం
నీకెంతో ఇష్టం
ఇద్దరం కలిసుండడం
ప్రేమ కవనానికి ఇష్టం.

-కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

అమ్మ ప్రేమ

అందమైన సృష్టికి సంకేతం అమ్మ
అమ్మ లేనిదే లేదు మనకీ సుందర జన్మ
అమ్మ చూపులే కురిపిస్తాయి అమృత ధారలు
అమ్మ పాదాల క్రిందే ఉన్నాయి స్వర్గపు ఆధారాలు
అమ్మ ఓడే ప్రతి శిశువుకి ఆనంద నిలయం
అమ్మ ప్రేమ దూరమైతే తప్పదు సమస్యల వలయం
దేవుడికి ప్రతిరూపం అవుతుంది అమ్మ
నా ధ్యాస నా ప్రతి శ్వాస అంటుంది అమ్మ
అమ్మను తలిస్తే మనస్సు ఆనందాల విహారం
అమ్మను మరిస్తే జీవితం దుఃఖాల సాగరం
అమ్మ అనే పిలుపులోనే ఉంది అనంతమైన ఆప్యాయత
అందుకే ప్రతి ఒక్కరము
చూపాలి అమ్మపట్ల చక్కని విధేయత

-అబ్దుల్ రఫీక్
సిద్దిపేట

మహిళ వందనం

అమ్మా నీకు వందనం
మహిళా మూర్తికి చందనం

అవని అంతా నీ సృష్టి
నీవు లేనిదే అనావృష్టి

ఇంటికి దీపం నీవమ్మా
మహిలో రత్నం నీవమ్మా

రుణము నీది తీర్చుకోనిది
మేలు ఎన్నడూ మరువరానిది

గౌరవం ఎంతో రావాలి
అమ్మ దైవమని తలవాలి

జగతికి వెలుగు నీవేలే
మీ రక్షకులం మేమేలే

మా జన్మకు రూపం నీవు
మా కష్టములను బాపావు

నీ కంట నీరు రావద్దు
సృష్టికి అమ్మ మా ముద్దు

-కమ్మరి శ్రీనివాస చారి
9177324124

ప్రేమ

డిగ్రీ చదువుతున్న దినేష్
చాలా ఆసక్తిగా
ప్రేమపై ఓ నాలుగు మాటలు చెప్పవా అని
పీజీ చదువుతున్న ప్రీతమన్ననడిగాడు
కళ్లు మూసుకొని ప్రేమిస్తుంది ప్రియురాలు
కళ్లు తెరుచుకొని ప్రేమిస్తుంది స్నేహితురాలు
కళ్లు ఉరిమి ప్రేమిస్తుంది భార్య
కళ్లు మూసేదాకా ప్రేమిస్తుంది అమ్మ
కళ్లలో ప్రేమ కనపడకుండా ప్రేమిస్తాడు నాన్న
అప్పుడన్నాడు దినేష్
ప్రకృతిలో అమ్మ ప్రేమను మించిందేమీ లేదని.

- డా॥ మార్క శంకర్ నారాయణ
సెల్: 9908416664

ఉగాది సోయగాలు

ప్రకృతి మాత ప్రసవవేదన పడితేనే
అరవిచ్చిన ప్రకృతి సోయగాలతో
పుడమి తల్లి పులకరించేది
కోటివెలుగులతో పుడమి తల్లికి శోభను తెచ్చేది ఉగాది

నవ రుచులు పంచగ వెలిసిన
తొలి తెలుగు పండగ ఐతేనే
నవ వధువులా ముస్తాబు అయ్యి ప్రకృతి మురిసిపోయేది
పుడమి తల్లికి పులకింతల సమీరము ఉగాది

అచ్చమైన తెలుగు సంప్రదాయపు
కట్టుబొట్టుకు నిదర్శననీ ఐతేనే
తెలుగు తల్లి ఒడిలో ప్రతి ఒక్కరూ ఒదిగి పోయేది
వెలకట్టలేని సంప్రదాయాల పెన్నిధి ఉగాది

కొత్త చిగురుల కొమ్మలపల్లకిలో ఊయల ఊగితేనే
కుహుకుహు రాగలతో కోయిలమ్మలు కులికేది
ప్రకృతిని పరవశింపచేసే
వేణు గానానికి ఆలయము ఉగాది

పువ్వుల సుగందపు జల్లుతో
పుడమి తల్లి పులకింతల సంద్రములో మునిగితేనే
మోదుబారిన పుడమి తల్లి సంతోషంతో పరవశించేది
పుడమి తల్లికి ఉషోదయపు వెలుగుల జల్లు ఉగాది

-ధనాశి ఉషారాణి
ఉషోదయ సాహితీ వేదిక అధ్యక్షురాలు
చిత్తూరు జిల్లా

అంతనీవే

సృష్టి కర్తలో సగభాగమై
చదువుల తల్లివై
నేల పైన భూదేవి వై
అన్నం పెట్టే అన్నపూర్ణదేవి వై
గొంతు తడిపే గంగా వై
ఆకాశంలో పైలెట్ వై
దేశానికి సరిహద్దు కాపల వై
దేశానికి మొదటి మహిళ వై

దేశాన్ని పాలించు మహిళవై
రాష్ట్రానికి మొదటి మహిళవై
రాష్ట్రాన్ని పాలించు మహిళవై
రక్షించే రక్షకబట్టువై
చదువు చెప్పే గురువై
న్యాయం చెప్పే న్యాయదేవతవై
కరోనా వైరస్ కు మందు కనిపెట్టే డాక్టర్ వై
సముద్రం లాంటి సంసారానికి అమ్మవై
పిల్లలకు తల్లివై
భర్తకు భార్యవై
ప్రతి దాట్లో ఒదిగి సాగిపో.
(అంతర్జాతీయ మహిళ
దినోత్సవం సందర్భంగా)

-చాపల మహేందర్
9949864152

వెలుగు రేఖలేవి

రైతు తలెత్తుకు బతకాలని
ఎవరన్నారో కానీ
వానకు ఎదురుచూస్తూ...
తలెత్తుకునే బతుకుతున్నాడు.!

యిత్తునం మన్నును
ముద్దాడినప్పటి నుండి,
మట్టి పొక్కిళ్ళతో
పెనవేసుకున్న పొర్లాట;

నేలతల్లి పొత్తిళ్లలోంచి
పొడుచుకొచ్చిన మొక్కల్లా,
గుండె నిబ్బరం చేసుకుని
నిటారుగా నిలబడాలన్న తండ్లాట..!

నాలుగు మబ్బులు
ఆలింగనం చేసుకున్నప్పుడల్లా,
రైతు కళ్ళల్లో
ఊరిన ఆనందాల చెమ్మ.!

మేఘాల తన్మయత్వాన్ని
ఉఫ్ న ఊది
గాలి మామ విడదీయంగనే
కళ్ళల్లోని చెమ్మ కంచికి.!

వరుణుడు నాలుగు కన్నీటి
బొట్లన్నా రాల్చలేదని,
ఎవరో ఒకరు రాల్చాలని
ఈ సారీ రైతన్నే రాల్చేశాడు
కరుణా సముద్రుడు కదా.!

కాల్వల్లో పారే నీళ్లతో
బంగారం పండిస్తరంట..!!
మేం కాలడ్డం పెట్టేదెప్పుడో?
మా పొలాలకు
కాల్వలు పారేదెప్పుడో??
మా కళ్ళల్లో
వెలుగు రేఖలెప్పుడో???

-గంగ
9676305949

అమ్మ - మొగ్గలు

మనకు జన్మనిచ్చి తనకు పునర్జన్మనిచ్చుకుని
జీవానికి రూపాన్నిచ్చే అపురూప దేవత
నిత్యం కోవెలలో కొలిచే దైవం అమ్మ

మన కళ్ళల్లో ఆనందంకోసం తన కళ్ళు కాయలు కాచేలా
మన కోసం నిరంతరం శ్రమించే శ్రమైకజీవి
ఎన్ని జన్మలకైనా ఋణం తీర్చుకోలేని అమృత మూర్తి అమ్మ

మనకు ప్రేమానురాగాలు పంచి నిలువెత్తు మనిషిని చేసి
తను రోగాల బారిన పడిన చలించని సహనశీలి
గర్భగుడిలో వెలిగే నిత్య దీపం అమ్మ

మనం ఎంత ఎత్తు ఎదిగిన చిన్నపిల్లే అనుకుని
ఇంకా ఏదో చెయాలని పరితపించే త్యాగశీలి
కంటికి రెప్పలా కాపాడే ప్రేమ మూర్తి అమ్మ

-కయ్యూరు బాలసుబ్రమణ్యం
7708277240

ప్రశ్నల వర్షం కురిపించిన "నీ రాక కోసం...'

మాకో వరం ఇవ్వవా,. అంటూ అందమైన ఆలోచనలకు అక్షరాకృతి ఇచ్చి తమ కవితలో

"నన్ను చూడకుండానే
నీ గుండెల్లో నాపై ప్రేమను నింపుకొని
నీ తొమ్మిది నెలల తపస్సుతో...
పసి పాపగా నను
నీ ఒడి నింపుకొని సంబరపడ్డావు.." అంటూ

ప్రతి మాతృమూర్తి పుట్టబోయే బిడ్డపై ఎంత మమకారాలు తన యెదలో పదిల పరుచుకుంటోంది అనేది ఈ కవితలో పొందుపరిచారు. రైతుల దుర్భర మైన పరిస్థితులను కళ్లకు కట్టినట్లు దృశ్యమానం చేశారు..

ఆశపోతు గాదు అనే కవితలో ఇలా చెప్పుకొచ్చారు

"తను పచ్చడి మెతుకులు తిన్న మంచిదే అనుకుంట అప్పు సప్పు చేసి ఎరువులు తెచ్చి ఏసుడు

తమకు వచ్చిన రోగానికి మందులు కొనకున్నా గాని.,

పంట కైతే పురుగుల మంది పట్టుకొచ్చి ఏసుడే

చాలా రైతుల ఇళ్లల్లో మనం చూస్తున్న వి ఎన్నో హృదయవిదారక దృశ్యాలు కళ్ళకు కట్టినట్లు చెప్పారు చాలా సున్నితమైన మనస్తత్వం గల



కవయిత్రి అకాల మృత్యువు కవితలో ఇలా అన్నారు

నేలతల్లి కన్నీళ్లు చూడలేక
నష్టాల ఊబి నీదలేక
ఆకలి అరుపులను ఓదార్చలేని
అన్నదాత తుది ప్రయాణం అందరినీ వదిలి
చెట్టు కొమ్మకు నిత్య జీవపు కోతికొమ్మచ్చి ఆటై..

వారు విన్నవించిన ప్రతి అక్షరం నూటికి నూరు శాతం నిజం

ఈ కవిత చదువుతున్నంతసేపు కన్నీళ్లతో కండ్లు మసకబారుతు హృదయం కన్నీటి సంద్రం అవుతోంది... ప్రభుత్వాలు రైతుకు వెన్ను దన్నుగా నిలవాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పకనే చెప్పిన కవిత ఇది... జై కిసాన్ మాటఇప్పుడు గాలిలో గిరగిర తిరుగుతున్న ముక్తి లేని ప్రేతాత్మ.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు

ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అంతటా మేం సగం అని నినదిస్తు నిరూపిస్తున్న నేటి ఆధునిక యుగంలో కూడా ఎన్నో ఎదుర్కొంటున్న సమస్యలను నిష్పక్షపాతంగా అక్షర రూపం ఇచ్చి సమస్యలను తూర్పారాబట్టారు

నీకు నీవే రక్ష అనే కవితలో ఆవేదనను ఇలా వెలిబుచ్చారు

"ఎందుకమ్మా వరుడి కోసం బేరాలు
ఏరా లాడిన ఆ వరుడే నిమగడై
నీ పాలిట యముడు అవుతుంటే..." అంటూనే

సంతలో పశువుల్లా బేరానికి సిద్ధపడ్డ వరుణ్ణి ఎద్దేవా చేశారు. శాస్త్ర విజ్ఞానం పెరగడం కూడా మహిళల పాలిట శాపం ఎలా వర్ధిల్లుతోంది అనే కోణంలో మరో కవితను సంధించారు వేలం... పేదరికమే కవచకుండలై తరుము తున్న బీదరికం కన్నెపిల్లల పాలిట శాపం వారి భవితను ప్రశ్నిస్తోంది.. వ్యాపార రూపుదాల్చిన వైద్యరంగం సరోగసీ పేరుతో అమాయక ఆడపిల్లల పచ్చటిబతుకులకు పచ్చనోట్ల చిచ్చు రేపిన వైనాన్ని నిలదీశారు

ఉషశ్రీ గారి నీ రాక కోసం కవితా సంకలనం ప్రతి ఒక్కరూ చదవాలి చదివి తీరాల్సిందే ఈ సంకలనం మొత్తం సామాజిక స్పృహతో మార్పు కోసంరాసిన కవితలే స్వతహాగా తాను సమీక్షకు రాలు అవడం కారణమేమో తను స్పృశించని అంశం లేదు అన్ని అంశాలపై తమదైన ముద్ర వేశారు పాఠకులను ఆసాంతం పుస్తకం చివరి దాకా చదివించే ప్రయత్నం చేశారు... చక్కని పదబంధాలు మెటాఫర్ లను వాడుతూ కవయిత్రి కి హృదయపూర్వక అభినందనలు

-ప్రతుల కోసం.. ఉషశ్రీ
8బి2-98/1 కట్ట రాంపూర్
కరీంనగర్-505001
సెల్..9440370066

-అరుణ కీర్తి పతాక.కరాదుల
9395147443

జనరేషన్ ఈక్వాలిటీ.. మహిళా సాధికారత

ఎందుకో మరీ..నిన్నే అడుగుతారిలా ...
పుట్టుకతో పురుషుడిలా
స్వాతంత్రం రాదా అలా...??
మైత్రేయి గార్గేయిలనుచూపుతారు
తమ్ముడితో సమంగా చదువెందుకంటారు
యాత్రనార్యస్తు అంటూనే
అగచాట్ల పాల్జేస్తారు
రెక్కలబండి తోలినా పక్కన ఓ బుడ్డోడినైన
పంపుతారెందుకో తోడుగ
వాడెంత కొట్టిన తగుల బెట్టినా
నీకదే నాకమనుకో అంతకు మించి
కదిలే స్వాతంత్రం లేదిక్కడ
ఇది స్త్రీలను
గౌరవించే పుణ్యభూమి మరి!!
అవును అందుకే ....
అర్ధరాత్రి కాదు పగలే అతివకే కాదు
పసిపాపకి కూడా ...స్వాతంత్రం లేదిక్కడ
ఇది రాక్షస ప్రతి రుధిర భూమి
పిశాచాలు నర్తించే కరాళభూమి...!!
అతను పనుంది లేట్ అవుతుంది అంటే ....
అదో...హుందా నువ్వంటే మాత్రం ....
మహా ఘోరం నేరం
మరీ పలికితే .....బరితెగింపేమో నేస్తం
తనస్నేహాలన్నీ స్టేటస్ కిరూటు
నీ పరిచయాలన్నీ పనికిచేటు
నీ శరీరం ఒక యంత్రం
అలసట అనకూడని మంత్రం
తనది మాత్రం అంతా తంత్రం
విశ్రాంతి అనే స్వాతంత్రం లేదిక్కడ
తన అభిరుచులు అతిఉత్తమములు
నీ ఇష్టాలు గొంతునొక్కబడ్డ ఖైదీలు
నోరు తెరిచే స్వాతంత్రం లేదిక్కడ
చదువు సంధ్య సంపాదన
శారీరిక మానసిక సాంఘీక
అడుగడుగునా అంతరాల గోడలు
అలవికానితేడాలు
మాటలలో శాసనాలలో
మగ్గుతున్న స్వేచ్ఛ విహంగాలు
గ్రద్దల చేత పొడవబడ్డ పక్షి కూనలు
స్వాతంత్రం ఒక హక్కైతే ...
అడగడమెందుకు సఖియా ....
నీది నీవు తీసుకో ....!!!!!
ఒకరిస్తారనుకుంటే
ఎన్నటికీ దక్కనిది తెలుసుకో .....!!!!

1857 మార్చి 8 అమెరికాలో మొట్టమొదట గా మహిళా కార్మికులు తెలిపారు ఇదే మొదటి సారి గా మహిళ వేసిన సాధికారతపై వైపు అడుగు.

పంతొమ్మిది వేల పదిహేడు సంవత్సరంలో మార్చి 8వ తారీఖున రష్యాలో మహిళలు రొట్టె కోసం అంటే తమ ఆహారం కోసం ఆ ఉద్యమమే రష్యన్ విప్లవానికి నాంది పలికింది అని అంటారు. వందేళ్ల నాటి అప్పుడు రగిల్చిన ఆ నిప్పు కణిక ఇంకా ప్రజ్వరిల్లు తూనే ఉంది అయినప్పటికిని పూర్తిగా ఆధిపత్యపు అహంకారాన్ని మసిచేయలేకపోతోంది.

సమానత్వం కోసం సాధికారత కోసంఇన్ని వందల సంవత్సరాల నుంచి పోరాడుతూనే ఉందిమహిళ.! రాతి యుగం నుంచి నేటి యుగం వరకూ... !!

సాధించింది ఏమిటి అంటే ప్రశ్నార్థకమే అనిచెప్పాలి.

" తరాలు మారుతున్న తరుణి కథలో మార్పు లేదు"

" కాల్చి ఒకడు టార్చి ఒకడు ఆమె ఒకడు కొన్ని ఇంకొకడు ఉన్మాద ప్రేమతో మరొకడు ఇలా రకరకాలుగా రేపు తింటూ ఉంటే ఎక్కడుంది ప్రగతి ఎక్కడుంది సమత మరి ఎక్కడుంది మానవత"

ఇక భారత దేశానికి వస్తే మొట్టమొదటిసారి అహ్మదాబాద్లో అనసూయ సారాభాయ్ టెక్స్టైల్స్ అసలే బార్ అసోసియేషన్ అనే పేరుతో తొలి మహిళా సంఘం ఆవిర్భవించింది. మొట్టమొదటిసారి 1914లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినం గా రాజ్య సమితి ప్రకటించింది. ఎన్నో దేశాలు దీనిని కొనసాగిస్తున్నాయి. ప్రతి ఏడూ ప్రపంచ మేధావులంతా కూడా మహిళల యొక్క గొప్పతనాన్ని పొగుడుతూ మహిళలకు సమాన హక్కులు లభించాలని అభినందిస్తున్నారు అలాగే ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కి ఒక థీమ్ ఉంటుంది. 20 20 మార్చి 8 ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కి తీసుకున్న థీమ్...

" i am generation Equality. Realizing Women's Rights."

రష్యాలో జరిగిన విప్లవం స్ఫూర్తిగా ఎన్నో దేశాలలో మహిళలు ఉద్యమాలు చేస్తూ వచ్చారు సాధికారత కోసం ఈనాటికీ పోరు జరుగుతూనే ఉంది

.. పూర్తి సాధికారత ఇంటా బయట సాధించారా అన్నది ఆలోచించాల్సిన విషయమే.

సమకాలీన పరిస్థితులకు అనుకూలంగా మహిళ ఎదుర్కొంటున్న సమస్యలకు అంతేలేదు సతీసహగమన లు బాల్య వివాహాలు దేవదాసి వ్యవస్థ. వరకట్నం ఇలా ఎన్నెన్నో అడుగడుగునా అగ్ని గుండాలను చీల్చుకుంటూ అస్తిత్వాన్ని నిలుపుకోవడానికి నాకు వాక్కు ఉంది అంటూ తన గొంతు సవరించుకుంటూ కేకలు వేస్తూ నే ఉంది మహిళ. ఆ స్వరం మూఢనమ్మకాలకు ఆచారాలను వ్యతిరేకించే దిక్కార స్వరం అయింది

ప్రపంచవ్యాప్తంగా నాటి నుంచి నేటి దాకా.

స్వతంత్రత కోసం సమాన హక్కుల కోసం, తమ అస్తిత్వాన్ని నిలుపుకోవడం కోసం స్త్రీలు పోరాడుతూనే ఉన్నారు... ఉమెన్ ఎంపవర్మెంట్ మూడు భాగాల మీద ఆధారపడి ఉంటుం ది

1.మొదటిది ఎడ్యుకేషన్, విద్య విద్యను పొందడం లో సమానమైన హక్కులు కలిగి ఉండటం

2.రెండవది జెండర్ డిస్క్రిమినేషన్, లింగ వివక్షత.

3.మూడవది రేషియల్ డిస్క్రిమినేషన్, జాతి కుల మత భేదాలు.

విద్య అన్నది అందరికి సమాన హక్కు ఈ నాటికి కూడా ఎన్నో ప్రాంతాలలో ఆడ పిల్లలకి చదువు అందరాని చందమామ గానే ఉంది..! "ఎడ్యుకేషన్ ఈజ్ సెలబ్రేషన్".. విద్యలేనివాడు వింత పశువు అని అంటారు.. ఆ పిల్లలకు విద్యను అందించడంలో వెనక అడుగు వేస్తున్న వాళ్ళని ఏమనాలి...???

ఇంకా ఎన్నో ప్రాంతాలలో అబ్బాయిలను అమ్మాయిలను వివక్షతతో చూస్తున్నారు చదువు విషయంలో ఆస్తి పంపకాల విషయంలో ఆడపిల్లలని ఏడ పిల్లలుగానో చూస్తున్నారే తప్ప తమ పిల్లలుగా చూడకపోవడం చాలా బాధాకరమైన టువంటి విషయం..!

ఆనాటి సమాజం నుంచి ఆధునిక యుగం వరకు అన్ని రంగాలలో మహిళలు సాధించినటువంటి.. సాధిస్తున్న ప్రగతికి ఉదాహరణగా ఎందరో ఉన్నారు.

అయినా సమాజంలో సమగ్రంగా మార్పు రాలేదు.

నిర్భయ భయమే పోలేదు మిస్ సిగ్గుతో చెలరేగుతున్న కామపిశాచి చాలు ఇంకా సమాజం పైన పడి ఆడ ఉంటే చాలు పసిపిల్లల లేదా పండు ముసలి రా అని చూడకుండా పిక్కు తింటున్నాయి.

ఆడ బొమ్మను కూడా అవతల లేని స్థితిలో దిగజారిపోతుంది సమాజం. ఇదంతా ఒక వైపు మరోవైపు మహిళ తనను తాను నిరూపించుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ మధ్యనే భారతదేశం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి మరో గొప్ప తీర్పు సైన్యంలో కూడా మహిళలకు ఉన్నతమైన స్థానాలను పదవులను కల్పించడం. ఏలి హ్యాట్సాఫ్ టు సుప్రీం కోర్ట్. ఈ సంవత్సరం మహిళ దినోత్సవం సందర్భంగా ఉన్న థీమ్ i am Generation Equality... చాలా సంవత్సరాల క్రిందటనే తన జీవితం లో నిరూపించిన గ్రేట్ లేడీ శ్రీమతి సుధా మూర్తి.

ఆనాటి కాలం లోనే అందరిని ఎదిరించి ఇంజనీర్ అయ్యింది. టాటా లోకోమోటివ్స్ లో ఉద్యోగాలు పడితే ఆడపిల్లలకు అర్హతలేదు అని నోటిఫికేషన్ చదివి, సాక్షాత్తు JRD టాటా గారికే ఉత్తరం రాసి ఆయనేను ఒప్పించి కార్మాగారాల్లోనూ,ఫ్యాక్టరీల్లోను ఆడవారు పనిచేయగలరు, వారిని వివక్షతతో చూడొద్దు అని.మెప్పించి telco లో ఉద్యోగం సంపాదించిన తొలి మహిళా ఇంజనీర్... !!

ఈవిడ మన అందరికీ స్ఫూర్తి.రెండువేల నాలుగు వందల ఎనభై కోట్ల ఆస్తికలిగి ఇన్ఫోసిస్ కంపెనీ ఛైర్పర్సన్ అయిన సుధా మూర్తిగారు గుణమే ఆభరణము అంటారు.

మహిళకు అవాకాశాలు కల్పించబడాలి.

She has to be outspoken.

ఒక్కసారి తనకు తానేమిటో తెలిస్తే... ఇక ఆమెనెవరూ ఆపలేరు.

కఠినసాధన తరువాతనే అద్భుతాలు ఆవిష్కరించబడుతాయి.

అమ్మాయిగా ఉన్నప్పుడే సామర్థ్యాలు పెంపొందించాలి ఆ అమ్మాయి మహిళగా మారితే అదే సాధికారత అవుతుంది.

ఈ కాలం లో ఆడపిల్లల రక్షణకు వీరులను తోడు పంపడం కాదు. వాళ్లకు కత్తి నివ్వాలి.

"Girl does not need knight she needs sword"

"ఎందుకో మరీ..నిన్నే అడుగుతారిలా ...
పుట్టుకతో పురుషుడిలా
స్వాతంత్రం రాదా అలా...??
మైత్రేయి గార్గేయిలనుచూపుతారు
తమ్ముడితో సమంగా చదువెందుకంటారు
యాత్రనార్యస్తు అంటూనే
అగచాట్ల పాల్జేస్తారు
రెక్కలబండి తోలినా పక్కన ఓ బుడ్డోడినైన
పంపుతారెందుకో తోడుగ
వాడెంత కొట్టిన తగుల బెట్టినా
నీకదే నాకమనుకో అంతకు మించి
కదిలే స్వాతంత్రం లేదిక్కడ
ఇది స్త్రీలను
గౌరవించే పుణ్యభూమి మరి!!
అవును అందుకే ....
అర్ధరాత్రి కాదు పగలే అతివకే కాదు
పసిపాపకి కూడా ...స్వాతంత్రం లేదిక్కడ
ఇది రాక్షస ప్రతి రుధిర భూమి
పిశాచాలు నర్తించే కరాళభూమి...!!

అతను పనుంది లేట్ అవుతుంది అంటే ....
అదో...హుందా నువ్వంటే మాత్రం ....
మహా ఘోరం నేరం
మరీ పలికితే .....బరితెగింపేమో నేస్తం
తనస్నేహాలన్నీ స్టేటస్ కిరూటు
నీ పరిచయాలన్నీ పనికిచేటు
నీ శరీరం ఒక యంత్రం
అలసట అనకూడని మంత్రం
తనది మాత్రం అంతా తంత్రం
విశ్రాంతి అనే స్వాతంత్రం లేదిక్కడ
తన అభిరుచులు అతిఉత్తమములు
నీ ఇష్టాలు గొంతునొక్కబడ్డ ఖైదీలు
నోరు తెరిచే స్వాతంత్రం లేదిక్కడ
చదువు సంధ్య సంపాదన
శారీరిక మానసిక సాంఘీక
అడుగడుగునా అంతరాల గోడలు
అలవికానితేడాలు
మాటలలో శాసనాలలో
మగ్గుతున్న స్వేచ్ఛ విహంగాలు
గ్రద్దల చేత పొడవబడ్డ పక్షి కూనలు
స్వాతంత్రం ఒక హక్కైతే ...
అడగడమెందుకు సఖియా ....
నీది నీవు తీసుకో ....!!!!!
ఒకరిస్తారనుకుంటే
ఎన్నటికీ దక్కనిది తెలుసుకో "....!!!!

ఎన్ని పథకాలు తెచ్చినా, మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా.... ఆలోచనల్లో మార్పురాకుంటే మహిళలే కాదు, దేశం కూడా అభివృద్ధి చెందదు స్త్రీ భోగవస్తువుగా పరిగణించబ డుతుంటే... అది కొనసాగు తుంటే అధోగతి తప్పదు..

మార్పు ఆలోచనల్లో రావాలి. విద్య విలువలు కలిగినదై ఉండాలి. దైహికంగా కాక నైపుణ్యాల ఆధారంగా పదవులు, అధికారాలు దొరకాలి.

వస్తుందనే ఆశిద్దాం.. !!

-రమాదేవి కులకర్ణి
8985613123

అమ్మలు-పునర్జన్మలు

సృష్టి స్థితి లయకారుడైన ఆదియోగే
అర్ధనారీశ్వరై సన్మార్గ దారి చూపగా
నడవంత్రపు పురుషాధిక్య సమాజం
అతివను అణచేసింది అబల నీవంటూ !

వంటింటి మసిగుడ్డలు కాదు మహిళలు
ఇంటి దీపమై వెలుగులు చిమ్ము ఇల్లాల్లు
పాతివ్రత్య పోషకులైన సీతలే కాదు
ఐశ్వర్య సృష్టిలో లక్ష్మి కటాక్షులు వారే !

పుట్టింటి పున్నమి చంద్రులైన కూతుర్లు
పూయించు వెన్నెల నవ్వుల పువ్వులు
మెట్టింట్ల మర్యాదలకు ప్రతీకలే కోడళ్లు
పునర్జన్మతో వంశాన్ని నిలిపే అమ్మలు !

చదువుల తల్లి సరస్వతులుగా మగువలు
అజ్ఞానాంధకారాల్ని తరిమే జ్ఞానజ్యోతులు
'దిశ'కంతుల గుండెల్లో త్రిశూలాలు దించే..
సర్వశక్తి స్వరూప భద్రకాళీమాతలు !

గ్రామపొలిమేరల్లో పోచమ్మలు
సల్లంగ దీవించే ఎల్లమ్మలు
కరుణ వర్షించే కట్ట మైసమ్మలు
గ్రామీణ అతివలేగా గ్రామ దేవతలు !

దుర్గలై కామాంధుల కళ్లు పోడిచి..
కాళీమాతలై మగపుటేనుగుల పీచమణచి..
ఝాన్సీలై వైరిపై కర్కశంగా కత్తి ఝుళిపించే ..
ఆడజాతి సమస్తాన్ని ఆరాతిద్దాం అందరం !

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఆమె

ఆమె ఒక సర్వనామమే
పలకడానికి-
కాని 'సర్వ' నామాలూ ఆమెవే!
ఆమె భూమి
మలినమా, అమలినమా
ఏదీ చూడదు, అంతా భరిస్తుంది
ఆమె గాలి
నీవాడా? నావాడా?
ఏదీ చూడదు
వాడవాడా ప్రాణవాయువుపోసి
దీర్ఘాయువిస్తుంది
ఆమె నిప్పు.
దుర్వినియోగం చేసావా
భస్మం చేస్తుంది
ఆమె నీరు.
పారబోస్తే ఉతికారేస్తుంది
ఆమె ఆకాశంలో సగం కాదు
ఆవేశం అంతా ఆమే!
ఆమె పంచ భూతాల
పంచామృతం.
ప్రకృతి కాకృతి 'ఆమె'
'స్త్రీ' అన్న ఆ అక్షరంలో
ఎన్ని మలుపులో
బతుకులోని
మలుపు మలుపులోను
ఆమెదే గెలుపు
శక్తికే శక్తి
ఆది పరాశక్తి!
(అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా..)

-చిమ్మపూడి శ్రీరామమూర్తి
సెల్: 9704177270

ఆడది

ఆడదంటే
దుర్మార్గులను
ఎదిరించే శక్తి స్వరూపిణి
అన్యాయాన్ని ఎదిరించే
ఆది శక్తి
తన లక్ష్యం నెరవేర్చుకొనే
చేతన్య దీప్తి
కష్టాలను కూడా ఇష్టాలుగా
స్వీకరించే సహన మూర్తి
ప్రేమానురాగాలు పంచి పెట్టె
కరుణమహి
తన శక్తి సామర్థ్యాలతో
ఎందరికో స్ఫూర్తిని ఇస్తుంది

మహిళగా లోకాన్ని మేలుకొలుపే ధీరురాలు
ఆడదంటే ఆబల కాదు సబల అని
తన కీర్తిని దేశ దేశాలకు
చాటుకొనే వీర వనిత
నిరంతరం శ్రమిస్తూ
కుటుంబ భారాన్ని మోసే యంత్రం

ఆడదంటే
అమ్మా అని పిలిపించుకొనే మాతృమూర్తి
ఆడదంటేనే
అమృతనానికి నిలువెత్తు నిదర్శనం
ఆడదంటేనే
మరియొకరికి జన్మనిచ్చే దేవత
పూజించ బడే లక్ష్మి
ఆరాధించే దైవం

ఎక్కడైతే
స్త్రీని గౌరవిస్తారో
అక్కడ ప్రతిరోజు
అంతర్జాతీయ మహిళా దినోత్సవమే

-అనిత దాపత్
9394221927

అమ్మవొ.. నాన్నవొ

ఇటుక ఇటుక పేర్చి కట్టిన
నీ సొంత ఇంట్లోనే.. నువ్
బితుకు బితుకుమంటూ
బ్రతుకుతున్నావంటే..

సుఖాల హరివిల్లు చుట్టూ పరుచుకుని ఉన్నా
విలాసాలెంతగా వూరిస్తూ ఉన్నా.. నువ్
ఆరనున్న దీపం పలె
చిన్నబోయి ఉంటున్నావంటే..

పదిమంది కూర్చున్న పందిట్లో
పైకి నవ్వు నటిస్తూ... నువ్
కడుపులో పొంగే దుఃఖాన్ని
కనురెప్పల తలుపులు మూసి దాస్తున్నావంటే..

కోరుకున్న స్వేచ్ఛని పొందలేక
అరల ఇరుకుల మధ్య ఇమడలేక.. నువ్
గాంభీర్యపు ముద్ర మాటున
మౌనపు పంచనెంతకూ వీడకున్నావంటే..

ప్రేమ తేమ ఏనాడో ఇంకిపోగా..
బండబారిన గుండెలతో.. నువ్
కారుణ్యపు చెమ్మకోసం కనిపించే కళ్ళల్లోతుల్లోకి
ఆశగా చూస్తున్నావంటే..

కొన్ని సానుకూల స్పందనల స్పర్శ కోసం
కాసిని ఓదార్పు నీటి జల్లుల హాయి కోసం.. నువ్
ఎదురు పడే మనసు మనసునీ
ఆబగా తడుముతున్నావంటే..

అర్థమవుతుందనుభవజ్ఞు లెవరికైనా
కనిపెంచిన పిల్లల మధ్యనే.. నువ్
కనిపించని సంకెళ్ళలో బందీగా ఉన్న
ఒంటరి అమ్మవొ.. నాన్నవొనని!

- ఎస్. కాశింబి
సెల్: 9052216044

తెలుగు సాహిత్యంలో బలమైన ముద్ర

ప్రముఖ కవి, రచయిత డాక్టర్ రాయారావు సూర్య ప్రకాశ్ రావు తెలుగు సాహిత్యంలో బలమైన ముద్రను వేస్తున్నారని 'ప్రసారిక' సాహిత్య పత్రిక సంపాదకులు, వరంగల్ లోని పోతన విజ్ఞాన పీఠం కార్యదర్శి నమిలికొండ బాలకిషన్ రావు అన్నారు. 'నా సాహిత్య జీవిత విశేషాలు' అనే అంశంపై పోతన విజ్ఞాన పీఠం వరంగల్ లో నిర్వహిస్తున్న ప్రసంగ పరంపరలో భాగంగా ప్రముఖ రచయిత డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నమిలికొండ బాలకిషన్ రావు ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ రావు సాహిత్య సేవను ప్రశంసించారు. తెలుగు సాహిత్యంలో సూర్యప్రకాశ్ రావు విశేషకృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కవిగా, కథకుడిగా, వ్యాస కర్తగా, సమీక్షకుడిగా, న్యూస్ రీడర్ గా, సంపాదకుడిగా, నటుడిగా, అనువాదకుడిగా విభిన్న ప్రక్రియల్లో, రంగాల్లో సూర్యప్రకాశ్ రావు కృషిని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావును పోతన విజ్ఞాన పీఠం కార్యవర్గం ఘనంగా సన్మానించింది.

బాల్యం నుండి తన రచనా వ్యాసంగం సాగిన తీరును డా.సూర్యప్రకాశ్ రావు ఈ కార్యక్రమంలో వివరించారు. గత 32 సంవత్సరాలుగా సాహిత్యరంగంలో కృషికి దోహదపడ్డ గురువులను, మిత్రులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా వ్యవహరించే పోతన విజ్ఞాన పీఠం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, తనను సన్మానించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను రచించిన గ్రంథాల విషయాలను ఆయన ఆసక్తికరంగా వివరించారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి డాక్టర్ పల్లేరు వీరస్వామి సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రముఖ కవి పల్లె నాగేశ్వరరావు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో కాళోజీ మిత్రమండలి కార్యదర్శి వి.ఆర్.విద్యార్థి, ప్రముఖ కవులు కాసర్ల రంగారావు, తాడిచెర్ల రవి, వనపర్తి పద్మావతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతి కృష్ణ 'చినుకు తాకిన నేల' పుస్తకావిష్కరణ

పుస్తకావిష్కరణలో భూపతి వెంకటేశ్వర్లు, సూర్యప్రకాశ్, శాంతి కృష్ణ, ఆవిష్కర్త ఆచార్య కొలకలూరి ఇనాక్, డా॥ ఏనుగు నర్సింహారెడ్డి, డా॥రెద్దం కృష్ణారావు, రాజావాసిరెడ్డి మల్లీశ్వరి, బైస దేవదాసు.

శాంతికృష్ణను సత్కరిస్తున్న నస్రీన్ఖాన్, వాసరచెట్ల జయంతి.

కవిత్వ పరిమళాన్ని అందరికీ పంచుతున్న కవయిత్రి శాంతికృష్ణ అని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఛైర్మన్ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో కవయిత్రి శాంతికృష్ణ రచించిన 'చినుకు తాకిన నేల' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొలకలూరి ఇనాక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి వ్యక్తి ఉన్న కవయిత్రి శాంతి కృష్ణ అని అన్నారు. రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి పుస్తక సమీక్ష చేశారు. తెలంగాణ సాహితి ఉపాధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి ఏనుగునర్సింహారెడ్డి, నేటినిజం సంపాదకులు బైస దేవదాసు, ప్రముఖ కవయిత్రి రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు రెద్దం కృష్ణారావు, సూర్య ప్రకాశ్, వెన్నెల సత్యం, రాపోలు సీతారామారావు, నస్రీన్ ఖాన్,వాసరచెట్ల జయంతి, రఘువీర్ప్రతాప్, అనంతోజు మోహన్ కృష్ణ, మూజాహీద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళామణి

మహిళా శిరోమణులు పలు రూపాలు
అమ్మగా జన్మనిస్తుంది
ఆలనాపాలనా చూస్తుంది
సోదరిగా ప్రేమ సుధలు కురిపించును
ఇలకు దిగి వచ్చిన దేవతా మూర్తులు
ఆలిగా తాళి బంధంతో బంధాలు పెంచును
కుటుంబమనే బండికి ఇరుసులాంటిది అతివ
కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకునే గృహలక్ష్మి
ఇంటికి వెలుగునిచ్చే దీపం
ఆగ్రహిస్తే అపర కాళీకమాత
అనుగ్రహిస్తే వరాలిచ్చే వరలక్ష్మి
అందరి ఆరోగ్యాన్ని కాపాడే వైద్యురాలు
ప్రతి మగవాడి విజయం
వెనుక ఆమె
సమస్త లోకమంతా మహిళామయం
మహిళాదినోత్సవాన అందరం
మహిళాశక్తి గొప్పదని చాటుదాం

-యాడవరం చంద్ర కాంత్ గౌడ్
9441762105

విలువలు తెలిసిన పాత్రికేయ దిగ్గజం "పొత్తూరి"

మంగళవారం కళావేదికలో పొత్తూరి వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అతిథులు.

సభలో ప్రసంగిస్తున్న డా॥ఎన్.గోపి. వేదికపై యం. ప్రమోదరావు, పి. మధుసూదనరావు, బైస దేవదాసు, ప్రొ. ముదిగొండ శివప్రసాద్ తదితరులు.

ఇతరుల అభిప్రాయాలకు విలువనిచ్చే గొప్ప మనసు పొత్తూరికి ఉండేదని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహిత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య ఎన్.గోపి అన్నారు. సాహితీవిలువలు తెలిసిన సంపాదకుడు పొత్తూరి అని ఆయన పేర్కొన్నారు. అకాడమీల పునరుద్ధరణ అంశంపై నివేదిక కోసం పొత్తూరితో తాను దేశమంతా పర్యటించినట్లు గోపి పేర్కొన్నారు. తాను వీసీగా ఉన్నప్పుడు పొత్తూరికి గౌరవ డాక్టరేట్ ఇచ్చే భాగ్యం తనకు కలిగిందన్నారు. విరుద్ధభావాల మధ్య సమతుల్యతను పాటించే గొప్పమేధావి పొత్తూరి వెంకటేశ్వరరావు అని 'ది హిందూ' ఆంగ్ల దినపత్రిక సీనియర్ జర్నలిస్టు నగేశ్‌కుమార్ అన్నారు. ఇప్పటికైనా పద్మభూషణ్ పురస్కారాన్ని పొత్తూరికి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని నగేశ్ కుమార్ సూచించారు. సాహితీకిరణం మాసపత్రిక, సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ సంపాదకుడు డాక్టర్ పొత్తూరి వెంకటేశ్వరరావు సంతాప సభ గానసభలో మంగళవారం జరిగింది. కార్యక్రమంలో పి. మధుసూదన్‌రావు (దూరదర్శన్), వల్లీశ్వర్ (ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక పూర్వ సంపాదకుడు), బైస దేవదాసు (నేటినిజం దినపత్రిక సంపాదకులు), రచయిత్రి డాక్టర్ కృష్ణక్క, వంశీ అధినేత వంశీరామరాజు, ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, సాహితీ విమర్శకుడు రమణ వెల మకన్ని, దైవజ్ఞశర్మ, బాల గంగాధరయ్య, జన్నాభట్ల, సి.వి.జి.కె. మూర్తి, కె.సుబ్బాయ మ్మ, ఎ.ఎల్.కిస్మత్‌కుమార్, డా॥కె.వి. కృష్ణకుమారి, కమలాకర భారతి, సాధన నర సిం హాచార్యులు, డా॥ టి. సుధాదేవి, సి. వెంకట్రావు, దశరథ రామయ్య, రఘురాం, పి. విజయలక్ష్మి, తంగిరాల చక్రవర్తి పాల్గొని పొత్తూరి చిత్రపటానికి పూలమాలవేసి ని వాళులర్పించారు. పొత్తూరి మరణం తెలుగు జర్నలిజానికి తీరని లోటని, పొత్తూరి ఆత్మకు శాంతి చేకూరాలని వక్తలు దైవాన్ని ప్రార్థించారు. జి.వి.ఆర్ ఆరాధన సంస్థ ఛైర్మన్ గుదిబంది వెంకటరెడ్డి, పొత్తూరి సుబ్బారావు, పెద్దూరి వెంకటదాసులు పర్యవేక్షణ చేశారు.

నిబద్ధతకు నిలువుటద్దం పొత్తూరి వెంకటేశ్వరరావు

పాత్రికేయరంగంలో విశేషకృషి చేసిన పొత్తూరి వెంకటేశ్వరరావు తెలుగు జర్నలిజంలో ఉన్నతమైన విలువలను పెంచిన నిఖార్సయిన మానవతావాది, నిబద్ధతకు నిలువుటద్దమని వక్తలు కొనియాడారు. లుంబిని ఉన్నత పాఠశాల, పాలమూరు సాహితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో ప్రసిద్ధ పాత్రికేయులు పొత్తూరి వెంకటేశ్వరరావు సంస్మరణసభను మార్చి 6 న నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, అనువాదకులు జలజం సత్యనారాయణ మాట్లాడుతూ ఐదు దశాబ్దాలపాటు పాత్రికేయరంగంలో నిజాయితీగా పనిచేసిన ఆదర్శవాది అని ప్రశంసించారు. ఏనాడూ జర్నలిజాన్ని వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించలేదన్నారు. ప్రతినిత్యం సమాజం కోసం తపనపడిన గొప్పవ్యక్తి అన్నారు.సభాధ్యక్షత వహించిన విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించిన అసలైన తెలంగాణవాది అని కితాబిచ్చారు. తెలుగుభాషకు, సాహిత్యానికి విశేషకృషి చేసిన అక్షరయోధుడని పేర్కొన్నారు.తెలంగాణ అమరవీరుల కవితా సంకలనం ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన మహబూబ్ నగర్ కు వచ్చారన్నారు. అంతకుముందు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇంకా ఈ సభలో ప్రముఖ కవులు కోట్ల వెంకటేశ్వరరెడ్డి, వల్లభాపురం జనార్దన, రంగినేని మన్మోహన్,డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ లు మాట్లాడుతూ ఆయనతో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సంస్మరణ సభలో కవులు విరజాజి రామిరెడ్డి, విశ్రాంతజిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయకుమార్, ఖాజా మైనోద్దీన్,శివశంకర్, ఆర్.చెన్నయ్య, పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ పురుషోత్తం, పవన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాహితీ బాలబంధు డా॥ ఎం.కె. రాము

మంగళవారం సాహితీ సప్తాహం ప్రారంభిస్తున్న జస్టిస్ బి. చంద్రకుమార్ సాధన నరసింహాచార్యులు, రామాచారి, కళా జనార్ధనమూర్తి, డా॥యం.కె.రాము, తదితరులు

బుధవారం జాహ్నవిని సత్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, లయన్ విజయ్‌కుమార్, చిక్కా రాందాసు, బి. జయరాములు తదితరులు.

గురువారం డా॥కె.వి.కృష్ణకుమారిని సత్కరిస్తున్న సినీ నటుడు బాబుమోహన్, రఘుశ్రీ, కృష్ణ తదితరులు.

శుక్రవారం ప్రముఖ గాయని సురేఖామూర్తిని సత్కరిస్తున్న ఎం. నర్సింహప్ప, రాంబాబు, కృష్ణ, బైస దేవదాసు, భారతి.

శుక్రవారం సభలో ప్రసంగిస్తున్న డా॥జె. చెన్నయ్య, డా॥ వోలేటి పార్వతీశం, మహ్మద్‌రఫీ, అక్కిరాజు సుందర రామకృష్ణ, యం.కె.రాము.



ఆదివారం సన్మానిస్తున్న కళా జనార్ధనమూర్తి, మంగళగిరి ఆదిత్యప్రసాద్, ఆచార్య టి. గౌరీశంకర్ తదితరులు

ప్రేక్షకులను అలరించింది.

రెండవరోజు (04-03-2020) బుధవారం సభలో వారు రచించిన గేయకవిత్వ పరిచయ సభను నిర్వహించారు. కళాకవితా రసమయం ఎంకే రాము అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ గారు పేర్కొన్నారు. గేయ రచయితగా సౌందర్యారాధన, భావనాత్మకత వీరి కవిత్వంలో, గేయాలలో ఉన్నాయన్నారు. ప్రేమ, సమత, లయ, క్రమబద్ధత వీరి కవిత్వంలో కనిపిస్తాయి అన్నారు. విశ్వసాహితీ అధ్యక్షుడు డా॥ బి.జయరాములు మాట్లాడుతూ ఎం.కె రాము రాసిన కవితా కల్పాలం గేయకవిత్వంపై సోదాహరణ ప్రసంగం చేసారు. ఈ పుస్తకంలో 50 కవితలున్నాయని, ప్రణయ భావుకత, సౌందర్యం, ప్రకృతి ఆరాధన, రాము కవిత్వంలో పరిమళిస్తున్నాయని అన్నారు. అనురాగం కన్నా త్యాగం గొప్పదనే జీవిత సత్యం రాము కవిత్వం తెలియజేస్తుందని, పుట్టపర్తి నారాయరణాచార్యులు, సినారె, శ్రీశ్రీ కవితా ధోరణులు రాము కవిత్వంలో ఉన్నాయని అభిప్రాయబడ్డారు. సభకు ముందు జాహ్నవి కృష్ణన్ రావేల రాసకేళికి జావళిని మనోహరంగా ప్రదర్శించింది. జాహ్నవిని సంస్థ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో విజయకుమార్, పండిట్ అంజిబాబు, చిక్కారామదాసు తదితరులు పాల్గొన్నారు.

మూడవరోజు (05-03-2020) గురువారం నాడు కవి, రసమయి సంస్థ అధ్యక్షులు ఎం.కె.రాము బహుముఖ ప్రజ్ఞాశాలి అని మాజీ మంత్రి బాబూమోహన్ అన్నారు. రామును వారి చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సభలో కవి రఘుశ్రీ, డా॥కె.వి కృష్ణకుమారి, పీవీ సాయిబాబా, డా॥ ఎంకే రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు గురువు ప్రతిభారాజ్ శిష్యులు నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఎంతగానో అలరించారు.

నాల్గవ రోజు (06-03-2020) శుక్రవారం నాడు ఘనంగా లలిత గీత నృత్య కదంబం నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో డా॥ ఎం.కె.రాము రచించిన "సంస్కార తరంగాలు" గ్రంథ విశ్లేషణ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదాయపు పన్ను శాఖ విశ్రాంత చీఫ్ కమీషనర్ ఎం.నరసింహప్ప హాజరయి తెలుగు సాహిత్యంలో లలిత గేయాలకు ప్రత్యేకమైన స్థానముందని, లలిత గేయ రచనలో తనదైన ముద్ర వేసుకున్న లలిత గేయ కళానిధి రాము అని కొనియాడారు. జవహర్ బాలభవన్ పరిపాలనా అధ్యక్షుడుగా ప్రజలకు మంచి పరిపాలన అందించారని తెలిపారు. విశ్లేషకుడిగా విచ్చేసిన గేయ రచయిత వెనిగెళ్ళ రాంబాబు సంస్కార తరంగాల్లోని ముఖ్య గేయాలను సోదాహరణంగా వివరించారు. సభాధ్యక్షత వహించిన నేటినిజం సంపాదకులు, సీనియర్ జర్నలిస్టు అయిన బైస దేవదాసు మాట్లాడుతూ.. 77 యేళ్ళ డా॥యం.కె. రాముగారు 50 యేళ్ళ క్రితం "రసమయి" సంస్థను స్థాపించి సాహిత్య, సాంస్కృతిక కృషిలో ఎంతో మందిని వెలుగులోకి తెచ్చి ప్రోత్సహించిన నిస్వార్థ జీవి అని అన్నారు. జవహర్ బాలభవన్ డైరెక్టర్‌గా బాలలకు భవిష్యత్తునివ్వడంలో ఎనలేని కృషి చేశారన్నారు. స్వయాన కవి అయిన రాము సంపాదకత్వంలో 5 గ్రంథాలు, 10 పుస్తకాల ప్రచురణ, 11 నృత నాటికలు, 14 ఆడియో క్యాసెట్ల రచన, 14 గీత రచన చేసిన చిత్రాలు-డాక్యుమెంటరీలు విడులయ్యాయని అన్నారు. కవిగా, సినీ కవిగా, గుర్తింపు తెచ్చుకుని సినారె సాహిత్యంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారని బైస దేవదాసు అన్నారు. ఇలాంటి సభలు జరుగుతుంటే ఇవి అవసరమా అని కొందరు ప్రశ్నిస్తుంటారని, కాని ఇలా ప్రముఖుల జన్మదినోత్సవాలు జరిగితే పదిమందికీ మంచి చేయాలని, తాము కూడా మంచి దారిలో నడవాలని రాబోయే తరం భావిస్తుందని తెలిపారు. వీరి జీవితం ఎంతో మార్గదర్శకం అవుతుందని కూడా అభిప్రాయబడ్డారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీగాయని సురేఖామూర్తి, ఏ.ఎన్ మూర్తి, డా॥ ఎస్.పి.భారతి, తాళ్ళపల్లి మురళీధర్‌గౌడ్, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నృత్యగురువు రేణుకా ప్రభాకర్ శిష్యబృందం ఆధ్వర్యంలో నందమూరి చందమామ నృత్యరూపకం అందరినీ ఆకట్టుకుంది.



డా॥ ఎం.కె.రాము 'సాహితీ సప్తాహం' సోమవారం జరిగిన ముగింపు సభలో డా॥ ఎం.కె.రామును సత్కరిస్తున్న ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా॥ తిరుమల శ్రీనివాసరావు, రామాచారి, ధర్మారావు, చంద్రతేజ, 'శిఖరం' కృష్ణ తదితరులు.

హైదరాబాద్, మార్చి 11 *(నేటినిజం ప్రత్యేక ప్రతినిధి):* ఒక వ్యక్తి మంచి చేస్తే మంచివాడని అంటారు. మంచితనమే అలవాటుగా చేస్తుంటే మహనీయుడని అంటారు. మంచితనం అంటే నిత్యం ఎవరికో ఒకరిని ఆదుకోవడమే కాదు. తన పని తాను ఎవరికీ నష్టం కలుగకుండా, ఎవరిని తమ వల్ల బాధపెట్టకుండా చేసుకోవడమే.

ఈ సమాజంలో కళలు వ్యాపార వస్తువుగా మారిపోయింది. మరొకరికి జీవనోపాధి అయిపోయింది. కానీ అక్కడక్కడా మంచితనం, మానవత్వం ఉండేవారు లేకపోలేదు. కళ దైవీకమైనది. అది కొందరి చేతుల్లోనే ప్రాణం పోసుకుంటుంది. అలాగే కాపాడబడు తుంది కూడా. బాలబంధు డా॥ ఎం.కె. రాము వృత్తి రీత్యా బాలభవన్ డైరెక్టర్ అనేక మందికి సేవ చేసారు. వారికిచ్చిన విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని అందరిని ఆదరిస్తూ మన్ననలను పొందిన వ్యక్తి వీరు. తనకిచ్చిన బాధ్యతను ఏలాంటి స్వప్రయోజనాలకు వాడుకోకుండా అనేకమందికి సాయం చేసినవారు. గతంలో వీరికి పెద్దలు ఎన్‌టిరామారావు, నాగేశ్వరరావు, సినారె వంటి దిగ్గజాలతో అత్యంత స్నేహభాంధవ్యాలున్నా ఎక్కడా గర్వం కనబరచలేదు. తన స్థానాన్ని వీరు మరచిపోలేదు. అందరిలో ఉంటూ, అందరి వాడిగా పేరు తెచ్చుకున్న ఎం.కె. రాము లాంటివారికి పుట్టిన రోజు అంటే మానవత్వం పరిమళించిన చోట అనే చెప్పుకోవాలి.

శిఖరం ఆర్ట్స్ మరియు త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో లలిత గీతాల రచయిత, బాలబంధు డా॥ ఎంకే రాము పుట్టినరోజును పురస్కరించుకుని వారం రోజుల పాటు గానసభలో ఎం.కె.రాము రచనల సాహిత్యోత్సవం నిర్వహించారు. **మంగళవారం (3-3-2020)** ప్రారంభమైన ఈ వారోత్సవాల్లో తొలిరోజు ఎం.కే. రాము రచించి, డా॥ సినారెకు అంకితమిచ్చిన "గీతారామం"29 లలిత గీతాల గ్రంథాన్ని ఆవిష్కరణ చేసారు.

కవి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ మనసులో మమతల పూలు పూయించే విధంగా ఈ గ్రంథం ఉందని ప్రశంసించారు. పిల్లలకు అర్థమయ్యే తీరులో, ఎంతో సరళంగా హృదయానికి హత్తుకునే విధంగా ఈ గ్రంథం ఉందని తెలిపారు. మానవీయతే ఎం.కె రాము గీతాల సారమని పేర్కొన్నారు. జవహర్ బాలభవన్ కార్యక్రమాలకు స్వర్ణయుగాన్ని ఆపాదించిన ఘనత ఎం.కె.రాముగారికే దక్కుతుందని సభాధ్యక్షులు ప్రొ॥ సుదర్శన్ సింగ్ అభినందించారు. గానసభతో ఎం.కె రాముకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని గానసభ అధ్యక్షులు కళాజనార్ధనమూర్తి అన్నారు. రసమయి సంస్థ అధినేతగానే కాకుండా కవిగానే రాము గారు ఎంతో క్షీరిని సాధించారని, ముందు ముందు మరింత కీర్తిని సాధిస్తారని వక్తలు ఆకాంక్షించారు. సాధన నరసింహాచార్యులు, గాయకుడు రామాచారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బేబి సాయిప్రియ రాము గీతాలకు నృత్యాన్ని ప్రదర్శించడం

ఐదవరోజు (06-03-2020) శనివారం ఎం.కె.రాము రచించిన "మనిషి ఎదిగితే" అనే గేయసంపుటిలోని పలుగేయాలను గూర్చి ప్రఖ్యాత కవి ఓలేటి పార్వతీశం చక్కగా విశ్లేషించారు. మనిషి ఎదిగితే అనే గేయ సంపుటి పరిశీలిస్తే అందులోని భావకుశలత, లలిత పదగ్రరాధన, చతురత ప్రత్యక్షంగా కనిపిస్తాయిని తెలిపారు. మానవాళి సుఖశాంతుల కోసం, కష్టాలనుంచి, మనోసంక్షోభం నుంచి బయటపడటానికి, రక్షించుకోవడానికి పలుగేయాల ద్వారా రాము గొప్ప ప్రయోగం చేసారని పేర్కొన్నారు.

ఈ సంపుటిలో దేశభక్తి, దైవభక్తి రెండూ మెండుగా ఉన్నాయన్నారు. ఈ సభలో అతిథులుగా జె. చెన్నయ్య, కళాజనార్ధనమూర్తి, అక్కిరాజు సుందరరామకృష్ణ, మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఎం.కె. రాము గేయాలలో శబ్ద సౌందర్యం, అర్థ గాంభీర్యం గోచరిస్తాయని అభివర్ణించారు. సగటు మనిషి సంక్షేమం, అఖండ భారత అభ్యుధయం ప్రతి మనిషికీ ఆదర్శం కావాలని ఎం.కె.రాము ప్రగాఢ వాంఛ అని దేశాంకిత జీవనులైన మహనీయులను హృదయపర్వంగా కీర్తించి, మనిషి ఎదగితే పలుగేయాల్లో మాతృదేశ భక్తిని ఎంకె,రాము ప్రకటించారని వక్తలు పేర్కొన్నారు.

సభకు ముందు మాధవి బృందం వారు ప్రదర్శించిన నవ శకానికే నృత్యరూపకాన్ని రసవత్తరంగా ప్రదర్శించారు. ప్రధాన వక్త, పార్వతీశం గారిని, నర్తకి మాధవిని అతిథులు ఘనంగా సత్కరించారు.

ఆరవ రోజు (07-03-2020) ఆదివారం జరిగిన సభలో "సినారె కవిత్వంలో రసాత్మకత" అనే గ్రంథంపై మంగళగిరి ఆదిత్యప్రసాద్ సోదాహరణంగా ప్రసంగించారు. సినారె కవిత్వానికి లయే ప్రాణమని పేర్కొన్నారు. సంగీతం పరిచయం ఉన్న సినారె తన సినీ గేయాల్లో, లలిత గీతాల్లో సంగీతాత్మకయైన సాహిత్యాన్నే వారు ఎక్కువగా రచించారని అన్నారు.

కవిత్వం శరీరమైతే చందస్సు ఆచ్ఛాదనలని ఆయన పేర్కొన్నారు. సహృదయశీలి, బహుముఖ ప్రజ్ఞాశాలి అని వక్తలు ప్రసంశించారు. కార్యక్రమంలో ఆచార్య టి. గౌరీశంకర్, కళాజనార్ధనమూర్తి, జి. ఆనంద్, బొబ్బిలి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రామాణికమైన పరిశోధన ఎంకె రాము చేసారని అన్నారు. సభకు ముందు కూకట్ పల్లి చిన్నారులు డి.సాత్విక, కావ్యశ్రీ,ఆయశ్రీ, యుక్త, ప్రణతి, హర్షితలు సంప్రదాయ నృత్యాలతో అలరించారు.

డా॥ ఎం.కె.రాము సాహితీ సప్తాహం ముగింపు సభ (08-03-2020) సోమవారం జరిగింది. ఈ సభలో సాహితీ ప్రముఖులు డా॥ తిరుమల శ్రీనివాసాచార్య, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సీవీ సాయిబాబా, చంద్రతేజ, రామాచారి, ధర్మారావు, పండిట్ అంజిబాబులు హాజరయ్యారు. సాహితీ బంధువులందరూ డా॥ ఎం.కె. రాముని ఘనంగా సత్కరించి, సాహితీ పరంగా వీరి సేవలను కొనియాడారు. మొదట లలిత గురువు రామారావు శిష్యులు ఆదిత్య, శ్వేత, శ్రేయ, మాధురి, కృత్తిక, సాకేత్‌లు రాము రచించిన లలిత గేయాలను మనోహరంగా ఆలపించారు. నాట్య గురువు సుప్రజ శిష్యులు అస్మిత, శశివదన, అనన్య, ఆరాధ్యలు అదిగో అమర కవి నారాయణ రెడ్డి గీతానికి అద్భుతమైన నృత్యాభినయం చేసారు. సంస్థ కార్యదర్శి కృష్ణ స్వాగతం పలికి, సభ సమన్వయం చేసారు.

మంచితనం, మానవీయత పదికాలాల పాటు నిలిస్తే, ఇలాంటి వారి ద్వారా భావిత రాలు ఆదర్శవంత మవుతాయని భావిస్తూ, ఎం.కె.రాము ఇలాగే అనేక పుట్టినరోజులు జరుపుకుంటూ అనేక గీతాలను రచిస్తూ, అందరికీ మార్గదర్శకులుగా ఉండాలని ఆశిద్దాం..

స్ఫూర్తి వంతమైన బడి ఆవరణంలో..

పాత నగర రచయితల సంఘం వారి మహిళా కవిసమ్మేళనం

(నేటినిజం ప్రతినిధి)

ఒక సంస్థ నిలబడాలంటే ఎంతో కష్టపడాలి. కష్టంలో నిజాయితీ ఉండాలి. నడిపే అధికారుల్లో క్రమశిక్షణ ఉండాలి. అంతటి నిజాయితీ, క్రమశిక్షణ కలిగినటువంటి పాఠశాల హైదరాబాద్ లోని గౌలిపురలో గాంధీబొమ్మ దగ్గర గల సారస్వత అకాడమీ ఉన్నత పాఠశాల ఎంతో చూడముచ్చటగా ఉంది.

మొదటగా రోజంతా పనులు చేసి అలిసిపోయినవారికి, తాగుడుకు బానిసై సమయాన్ని వృధా చేసేవారికి అక్షరాలను బోధించాలని నిర్ణయంతో, విద్యుత్ లేకున్నా, లాంతర్ల సహాయంతో ఆరుబయట ప్రారంభమైంది ఈ ప్రయత్నం. కొన్నాళ్ళకు ఒకే ఒక్క హాలులో 5 తరగతులు ఉంచి అక్కడి పిల్లలకు చిన్నగా పాఠశాలగా మార్చారు. 1960 వ సంవత్సరంలో 15 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ పాఠశాల నేడు 350 మంది విద్యార్థులతో ఆంగ్ల మాధ్యమంలో పదవ తరగతి వరకు ఎదగడం అంటే మాటలు కాదు. అంతే కాకుండా ఇక్కడ అన్ని సదుపాయాలతో, డెజిటల్ ల్యాబ్ తో సహా, క్వాలిఫైడ్ టీచర్స్ ఉండటం విశేషం. కేవలం చదువే కాకుండా పిల్లలకు రోజు పాలు అందించడం, యోగా, మెడిటేషన్ క్లాసస్ కూడా నడిపించడం గర్వకారణం. అంతే కాకుండా ప్రతి నేషనల్ ఫెస్టివల్‌కి విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే దిశగా, విద్యార్థుల్లోని వివిధ రకాలైన కళలను ప్రోత్సహించడం కూడా చేస్తున్నారు. ఒకవైపు ఫండ్స్ లేకున్నా, ఆ ప్రాంతంలో విద్యార్థులకు పాఠశాల అవసరమని గుర్తించి, ఈ పాఠశాల ఎదుగుదలకై పూనుకున్న బొడ్డు ఓంప్రకాష్ (ఛైర్మన్, సారస్వత అకాడమి ట్రస్ట్) శ్రీ మనోహర్ మిట్టా (అధ్యక్షులు, సారస్వత అకాడమి ఉన్నత పాఠశాల), దుర్గేశ్‌లింగం గౌడ్ (సెక్రటరీ, కరస్పాండెంట్) శ్రీమతి దీప్తిశ్రీ (ప్రధానోపాధ్యాయని), పి. ప్రకాష్‌రాజ్(ట్రెజరర్) గార్లు ఈ పాఠశాల ఎదుగుదలకై చూపిన శ్రద్ధ, కృషి గణనీయమైనది అని చెప్పుకోవాలి. పాఠశాల నిర్మించి నేటికి 60 సంవత్సరములు అయిన కారణంగా 60 వసంతాల వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని పూనుకున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ పాత నగర రచయితల సంఘం వారు ఈ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ సామాజిక సమస్యలపై కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మొదటి సమావేశంలో పాతనగర రచయితల సంఘం అధ్యక్షులు చింతపల్లి సుదర్శన్ అధ్యక్షత వహించగా, రేడియం (ప్రముఖ కవి అభినందనలు అందించారు. కె. హరినాథ్ (ప్రముఖ కవి) కన్వీనర్‌గా పాల్గొని సభను నిర్వహించారు.

రెండవ సమావేశంలో శ్రీమతి దేవలపల్లి సునంద రచించిన "అక్షర సుగంధం" కవితా సంపుటి ముఖ్య అతిథి ప్రముఖ కవయిత్రి స్వాతి శ్రీపాద చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఆ తర్వాత కవిసమ్మేళనం జరిగింది. ఆ సభకు ముఖ్య అతిథిగా స్వాతి శ్రీపాద మాట్లాడుతూ మహిళలకు హక్కులు ఒకరిస్తే తీసుకునేవి కావని, మనకు మనమే హక్కుల్ని సాధించుకోవాలని తెలియజేసారు. విద్యార్థులకు ఆంగ్లం ఎంతో అవసరమైనా, తెలుగులో మాట్లాడాలని సూచించారు. చదువుతో పాటు సృజనాత్మకత తోడయితే భవిష్యత్ మరింత మెరుగవుతుందని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవయిత్రి శైలజామిత్ర మాట్లాడుతూ, పరిశుభ్రత నుండే విజ్ఞానం వస్తుందని, తోటివారి కష్టాన్ని మన కష్టంగా భావించినప్పుడే కవిత్వం వస్తుందని తెలిపారు. దేవలపల్లి సునంద రచించిన కవితా సంపుటిని సంక్షిప్తంగా సమీక్షించారు. ఎంతో సరళమైన ఆ కవిత్వాలు పాఠశాల విద్యార్థులకు సైతం అర్థమయ్యే రీతిలో ఉన్నాయని తెలిపారు. అధ్యక్షులుగా విచ్చేసిన స్పార్క్ పాఠశాల ప్రిన్సిపల్, శ్రీమతి రమాదేవి కులకర్ణి మాట్లాడుతూ విద్యార్థులలో సంఘటితమైన శక్తి ఉండాలని, సమాన హక్కులకై స్త్రీలు వెంటపడకూడదని, విద్యార్థి దశనుండి స్త్రీలకు పోరాడే శక్తిని కలిగి ఉండాలని తెలిపి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చారు. ఈ కవిసమ్మేళనంలో ప్రముఖ కవయిత్రులు స్వాతి శ్రీపాద, శైలజామిత్ర లతో పాటు రమాదేవి కులకర్ణి, శ్రీమతి అరుణ నారదభట్ల, సి.హెచ్ ఉషారాణి, నస్రీన్‌ఖాన్, సలీమ, పులి జమున, పురిమళ్ళ సునంద, తుర్లపాటి లక్ష్మి, రజనీ కులకర్ణి, టి. విజయలక్ష్మి, మంజుల సూర్య, సునీత ధోత్రి, గంజి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సభానంతరం కవయిత్రులకు ఘనంగా సత్కరించారు.

జ్ఞాపికలతో కవి సమ్మేళనంలో పాల్గొన్న కవయిత్రులకు జ్ఞాపికలు అందజేసిన సారస్వత అకాడమీ ఉన్నత పాఠశాల సిబ్బంది.

శ్రీమతి దేవలపల్లి సునంద రచించిన "అక్షర సుగంధం" కవితా సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించిన కవయిత్రులు

సారస్వత అకాడమీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం

పురస్కార గ్రహితలతో మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్‌గౌడ్. ● సభలో ప్రసంగిస్తున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి జి. కిషన్‌రెడ్డి.

దేశవ్యాప్తంగా షీటీమ్‌ల ఏర్పాటు

సమాజంలో సగబాగమైన మహిళలకు ఇబ్బందులు కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి జి. కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళల రక్షణకు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'షీ టీమ్స్' బాగా పనిచేస్తోందని, ఈ తరహా బృందాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్ర భారతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ మహిళా ఐఏఎస్, ఐపీ స్, ఐఎఫ్ఎస్ అధికారులు, మేధావివర్గంతో సమావేశం నిర్వహించి మహిళాభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుందో నివేదిక ఇవ్వాలని కోరారన్నారు. రాష్ట్ర అబ్కారీ శాఖల మంత్రి డా॥. వి. శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర పశు సంవర్ధక మత్స్యశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఈ సందర్భంగా పలువురిని మహిళా దినోత్సవ విశిష్ట పురస్కారాలతో సత్కరించారు.

స్త్రీ ఔన్నత్యం

స్త్రీ అంటే శక్తి స్వరూపిణి.ఆమె లేనిదే జగతి లేదు.స్త్రీ అమ్మగా,అక్కగా, చెల్లిగా, వదినగా గౌరవించబడుతుంది.అదే మన భాలతీయ సంస్కృతిలోముఖ్యమైనది. ఎంతవారలైనా కాంత దాసులే అనే మాటకొస్తే, కరణేషు మంత్రిగా సహకరిస్తుంది. రాజుకన్నా మంత్రియే తెలివైనవాడు. అలాంటి స్త్రీ గురించి పోతన భాగవతములోని ఒక సన్నివేషం. దేవదానవులు సాగరమదనం చేస్తున్నప్పుడు హాలాహలం ప్రభవించగా లోక కళ్యాణార్థమై శివున్ని గరళాన్ని మ్రింగుమని ఆదేశిస్తుంది.ఇక్కడ పార్వతి మంత్రి, శంకరుడు రాజుగా భావిద్దాం.

కం.మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళసూత్రంబునెంత మది నమ్మినదో.

పార్వతి చెప్పితే గళాన్ని మ్రింగాడు.అంటే ప్రజల శ్రేయస్సును కోరిన పార్వతి మంత్రి అంటే దేవతలకు కూడ స్త్రీ గొప్పదే. అటువంటి దేవతను ఈ రోజు తలచుకోవడం మహిళా లోకానికే మకుటాయమానం. ఆలయాలలో కూడ మహిళలదే.ఆలయాలలో వాళ్ళు చేసే పూజలు చూస్తే దేవుడు తప్పక దిగివస్తాడనిపిస్తుంది.అంతటి భక్తిపారవశ్యం.వారు లేకుంటే ఆలయాలన్నీ వెలవెలబోతాయి. దేవుడుకూడ పూజకు నోచుకోక చింతిస్తాడు. సంసార జీవనంలో గాని భక్తిప్రపత్తులలోగాని మహిళలకే పెద్దపీఠం. వేయేల ముల్లోకాలలో ముగురమ్మలదే అగ్రస్థానం. ఇక సమాజంలోకి వస్తే కొన్ని మార్చుకోవాలి. క్షమయాధరిత్రి అనేమాట అప్పుడుకాని ఇప్పుడు చెల్లదు. మండే నిప్పుకణికే కావాలి. ఇక కార్యేషు దాసి మాటకొస్తే తను ఏ వృత్తిలో ఉన్నా యజమాని ముందుతన కర్తవ్యాన్ని నిర్వహించాలి తప్ప లొంగి ఉండకూడదు. కాముకుల గుండెల్లో గునపాలు దించాలి. తన్నుతాను రక్షించుకొనే వ్యక్తికావాలి. మహిళా దినోత్సవం జరుపుకోవడం మనందరి భాధ్యత.

మహిళాలోకం వర్ధిల్లాలి.

-ఎలగందుల లింబాద్రి
పద్యకవి
7659834393.

మెరుపులు

రేపగలు శ్రమిస్తే
రేపటికి పురోగతి
ఓపిక విశ్రమిస్తే
మాపటితో తిరోగతి

నిన్నటి గాయాలు
రేపటి పాఠాలు
రేపటి గేయాలు
నిన్నటి పాఠాలు

ఆశలకు కళ్లెంవేస్తే
అశాంతిని జయిస్తావు
ఆశయాలు ఫలిస్తే
శాశ్వతమై నిలుస్తావు

ఆడంబరాలతో కొలిస్తే
అందదు లొంగదు
ఆర్తితో పిలిస్తే
అందరి వశమవుతాడు

విజ్ఞాన యుగమిది
మేధస్సు వికసిస్తున్నది
ఆధునిక యుగమిది
హృదయం సంకుచితమవుతున్నది

-లలితాకృష్ణ
7842906949

రంగు వెలసి పోయింది.

వడలిపోతున్న జీవితపు
చెక్కిళ్ళపైన పూసిన
యవ్వనపు రంగు వెలసిపోతుంది.
నిద్రలేని తెల్లని కనుపాప
స్వచ్ఛత మాసిపోతుంది.
మూగబోయిన ఊసులు
మాగన్నులా ముడుచుకుంటే
వేకువ చూడని కోర్కెలు
తెలవారుతున్నాయి.
నల్లని మేఘం దేహం
చెమట బిందువుల
శ్వేత చినుకు జారి
పూరేకు పొదలలో పడి
వర్ణహీనమైంది.
వెలసిన గోడలా అక్కడక్కడా
దిగులు మరకలు,
తొలిపొద్దు పచ్చని బొట్టు
గోధూళి నీరెండని కలగలిసి
రాత్రి వెన్నెల మరకలా,
రంగు మార్చుకుంది,
ఏ రంగు అయినా బంధించిన
ఎర్రని పెదవులు తెరుచుకున్న వెంటనే
రంగు వెలసిపోయి
తెల్లని పలువరుస పక్కన చేరుతుంది.

-సముద్రాల శ్రీదేవి,
9949837743

భక్తి భజనల కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందిస్తాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వీ. రమణాచారి అన్నారు. భక్తిభజన సంకీర్తన ప్రచార పరిషత్, సంకీర్తనార్చన మాస పత్రిక సంయుక్తాధ్వర్యంలో

భక్తి భజనలు ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్‌లో మంగళవారం జమాల్‌పూర్ సక్కుబాయి పేరిట ఏర్పాటు చేసిన జీవిత సాఫల్య పురస్కారాలను పలువురు మహిళలకు అందజేసి ఘనంగా సత్కరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ టి.గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సారస్వత పరిషత్తు కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య, సంఘసేవకులు కె. లక్ష్మారెడ్డి, కె.కృష్ణారెడ్డి, కె. విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జీవన సాఫల్య పురస్కారాలను పద్మావిజయమ్మ, జి. సుశీలమ్మ, కె. వెంకటమ్మ, ఎల్. పరమేశ్వరీబాయ్, కె.వి.సత్యవతి. మల్లాది విజయలక్ష్మి, అయ్యగారి సరస్వతమ్మలకు అందజేశారు. భక్తిభజన సంకీర్తన ప్రచార పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు జే.ఎస్.వీ. శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుధారాణి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో సీతా రామాంజనేయ భజన మండలి సభ్యులు పలు సంకీర్తనలను శ్రావ్యంగా గానం చేసి ఆహుతులను భక్తి పారవశ్యంలో ముంచేత్తారు.

ఆత్మీయత

ఆచితూచి అడుగులు వేస్తూ - అందరినీ అలరించేలా చేసే సాధికారికత - ఆత్మీయత
ఆరాటాన్ని అదుపులో వుంచుకునేలా అందిస్తుంది సౌమ్యత - ఆత్మీయత
ఆపేక్షగా అలరిస్తూ ఆక్షేపణలు చేయనివ్వని విజ్ఞత - ఆత్మీయత
ఆసరాను అడుగడుగునా అందుకునేలా చేసే రూపలత - ఆత్మీయత

ఆరాధ్యులుగా ఆరాధించేలా మనసును ఊయలలూగించే ఉన్నత - ఆత్మీయత
ఆణిముత్యమంటి ఆలోచనలతో అడుగిడేలా చేసే ప్రమోదిత - ఆత్మీయత
ఆర్భాటం చేస్తూ - ఇరుకున పెట్టక దరిచేరనీయదు చీకు చింత - ఆత్మీయత
ఆత్మబంధువును మించిన అమూల్య సంపదనందించే మమత - ఆత్మీయత

ఆకురాయి వంటి ఆత్మ బలాన్ని అందించే నమ్రత - ఆత్మీయత
ఆవుపాలలోని స్వచ్ఛతగా వుండేలా నేర్పించే సమున్నత - ఆత్మీయత
ఆహ్వానిస్తూ అడుగులు వేస్తూ అహంతో చెలరేగనివ్వదు కలత - ఆత్మీయత
ఆశల ఆశయాల ఆలోచనలకు భరోసానందించే భగవద్గీత - ఆత్మీయత

ఆరోగ్యప్రదమైన అనుబంధాన్ని అల్లుకునేలా చేసే అమృతలత - ఆత్మీయత
ఆరోహణ క్రమంలో అభివృద్ధితో అలరించేలా చేసేసే ప్రసన్నత - ఆత్మీయత
ఆజన్మాంతం - నీకు నేనున్నాననే సహకారపు సౌశీల్యపు సుమలత - ఆత్మీయత
ఆకాశగంగలా అభిమానాన్ని అభిసేకించే మహోన్నత ఘనత - ఆత్మీయత



-లంకా వెంకట సుబ్రహ్మణ్యం
సెల్: 94404 48650

మల్లెతీగ
సాహిత్య సేవాసంస్థ
92464 15150
81255 51051
డోర్ నెం.41-20/3-24
మన్నవవారి వీధి, కృష్ణలంక,
విజయవాడ-520 013.
Email : malleteega@gmail.com
kalimisri@gmail.com

మల్లెతీగ పురస్కారం-2019
ఫలితాలు

మల్లెతీగ పురస్కారం కోసం కవితల్ని ఆహ్వానించగానే రెండు తెలుగు రాష్ట్రాల, రాష్ట్రేతర తెలుగు కవులు 225 మంది స్పందించి తమ కవితల్ని పంపారు. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

225 ఎంట్రీలకు గాను 390 కవితలు ఈ పురస్కారం కోసం మా కార్యాలయానికి అందాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రధాన వస్తువు, వస్తు నిర్వహణ, భావనాశక్తి, అభివ్యక్తి, అలంకార భావచిత్ర ప్రతీకాది శిల్పనైపుణి, భాష, శైలిలను పరిగణనలోకి తీసుకుని తుది ఫలితాలను ప్రకటించాం. న్యాయనిర్ణేత శ్రీరామకవచం సాగర్ గారికి, సహకరించిన వజ్జల కృష్ణమూర్తిశర్మ గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు. పాల్గొన్న కవులందరికీ ధన్యవాదాలు.

ఫలితాలు

ప్రధాన పురస్కారం - రు.5000/-
1. శ్రీ కె.సుధేర, గాజువాక, విశాఖ, మన్నెం చేసుకోని పున్నెం కవిత

ఆత్మీయ పురస్కారం - రు.1000/-
2. శ్రీ సుంకర గోపాలయ్య, కాకినాడ, మళ్ళీ మనిషికోసం కవిత
3. శ్రీ కొమ్మవరపు విల్సన్‌రావు, హైదరాబాద్, బతకాల్సినకాలం కవిత
4. శ్రీ శ్రీకంఠస్మార్తి, కాకినాడ, నీలోని తుఫాను కవిత
5. శ్రీ యు.లక్ష్మీనరసింహగౌడ్, నెల్లూరు, అనగనగా ఒకరోజు కవిత
6. శ్రీ చొక్కర తాతారావు, విశాఖపట్నం, అమెకోసం మళ్ళీ జీవించాలి కవిత

బహుమతి ప్రదాన సభ తేదీ
వివరాలు త్వరలో తెలియజేస్తాం.

ఈ పురస్కారాలను కీ.శే.వజ్జల విజయలక్ష్మి గారి జ్ఞాపకార్థం
వారి కుమారుడు వజ్జల కృష్ణమూర్తిశర్మ
(జవాన్ల గేయ రచయిత -యుఎస్ఏ) అందజేస్తున్నారు.

కె.సంపత్, ప్రధాన కార్యదర్శి
కలిమిశ్రీ, అధ్యక్షులు

ప్రత్యేక పురస్కారం - రు.500/-
శ్రీ అవ్వారు శ్రీధర్‌బాబు, నెల్లూరు
అధ్యాయాలు కవిత
శ్రీ అవుల వెంకటేశులు, అనంతపురం
నాగలి జెండా కవిత
శ్రీ పొత్తూరి సీతారామరాజు, కాకినాడ
అవ్యక్తగాయం కవిత
శ్రీ జి.ఉషారాణి, గూడూరు, నెల్లూరు
కొత్తనారు కవిత
శ్రీ మోపూరు పెంచలనరసింహం, నెల్లూరు
అసంపూర్ణవాక్యం కవిత
శ్రీ చిన సత్యనారాయణ, విజయనగరం
మట్టిలోగిళ్ళలోంచి కవిత
శ్రీ ఎల్.సాంబమూర్తి, శ్రీకాకుళం
యుద్ధం నాకు కొత్త కాదు కవిత
శ్రీ వాయుగుండ్ల శశికళ, నెల్లూరు
ఇప్పుడు తగలెయ్యవచ్చు కవిత
శ్రీ బద్దిరాజు ప్రవీణ్‌కుమార్, హైదరాబాద్
వివర్తం కవిత
శ్రీ గుంటాన జోగారావు, విశాఖపట్నం
ఘనమానుషి కవిత

నేటినిజం చందా వివరాలు

ప్రతి వారం ప్రచురిస్తున్న 'సాహితీ కెరటాలు' గల 'నేటినిజం' 260 సంచికలు + పోస్టల్ ఛార్జీలు కలుపుకుని **5** సం॥రాలకు రూ.**700/-**, **10** సం॥రాలకు రూ **1200/-** మీ చందాను 'నేటినిజం' తెలుగు దినపత్రిక పేరిట ఎం.ఓ. లేదా డిడిగానీ, ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.

'నేటినిజం' దినపత్రిక, ఎస్ఆర్‌టి-74, జవహర్‌నగర్,
హైదరాబాద్-500 020.

వనితా శక్తికి జేజేలు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా నారీశక్తి పురస్కారం స్వీకరిస్తున్న శ్రీకాకుళం జల్లాకు చెందిన పడాల భూదేవి. గిరిజన మహిళలు, వితంతువుల ఆర్థికాభివృద్ధికి, పోడు వ్యవసాయాభివృద్ధికి కృషి చేసినందుకు ఆమెకు ఈ పురస్కారం లభించింది.

ఘనంగా మహిళా దినోత్సవం

మహిళాశక్తికి యావత్ భారతావని జేజేలు పలికింది. అంతర్జాతీయ మహిళాదినోత్సవం దేశవ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగింది. స్త్రీ 'శక్తి'కి సన్మానాలు, పురస్కారాలతో నీరాజనాలు పట్టారు. దేశవ్యాప్తంగా 'ఆర్సియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా' ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని చారిత్రక ప్రధానమైన కట్టడాలు, స్మారక చిహ్నాల ప్రాంగణాల్లో ఆ సంస్థ ఆదివారం మహిళలందరికీ ఉచిత ప్రవేశాన్ని కల్పించింది. ఎయిరిండియా సంస్థ పూర్తిగా మహిళా సిబ్బందితో 52 విమాన సర్వీసులు నడిపింది.

రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు తలసాని, సత్యవతి, శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా మహిళా దినోత్సవ పురాస్కారాన్ని అందుకుంటున్న అయినంపూడి శ్రీలక్ష్మి.



పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం 70 మంది పారిశుద్ధ్య మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. భోలక్‌పూర్‌లోని ఎవర్‌గ్రీన్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈకార్యక్రమానికి బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె. హేమలత, జీహెచ్ఎంసీ బేగంపేట్ సర్కిల్ ఉపకమీషనర్ ముకుందరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, సర్దార్‌పటేల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అయిల చంద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న నిజమైన శ్రామికులను సన్మానించే అరుదైన కార్యక్రమం నిర్వహించిన సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వై. సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ. పావని, సభ్యులను వారు అభినందించారు.

రాగరమ్య సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం అలివేణి.. ఆణిముత్యమా శీర్షికన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ నృత్య గురువులను సత్కరించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎన్. లక్ష్మీపార్వతి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, సంస్థ అధ్యక్షురాలు రమ్యనాయుడు తదితరులు పాల్గొని పురస్కార గ్రహితల సేవలను కొనియాడారు.

తెలంగాణ సారస్వత పరిషత్తులో కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంయలో శ్రీశక్తి అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ న్యూఢిల్లీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, బిక్కి కృష్ణ, ఫిలింఛాంబర్ సభ్యులు డాక్టర్ పద్మిని నాగులపల్లి, సినీ నటి రిజ్వానీ బేగం, సంస్థ వ్యవస్థాపకురాలు లిమ్మా బిందు పాల్గొని వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలకు అవార్డులను అందజేసి వారి సేవలను కొనియాడారు.

డా॥ పాలకోడేటి అప్పారావు స్మారక ద్వితీయ కథానికల పోటీ 2020

గత సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా ఉగాది సందర్భ ంగా కథానికల పోటీ నిర్వహించడానికి ఎం. వి.ఆర్. ఫౌండేషన్ నిర్ణ యించింది. క్రింం సంవత్సరం విజేతలకు అందించిన బహుమతి మొత్తం ఆరువేల రూపాయల మొత్తం పదివేలుగా పెంచుతూ మొదటి బహుమతి ఐదు వేలుగాను, రెండవ బహుమతి మూడు వేలుగాను, మూడవ బహుమతి రెండు వేలుగాను నిర్ణయించడమైనది. కావును రచయితలూ/రచయిత్రులు తమ కథానికలు ఎనిమిది పేజీలకు (పేజీకి ఒకవైపు మాత్రమే) మించకుండా సామాజిక ఇతివృత్తంతో రాసి హామీ పత్రాన్ని జతచేసి ఈ క్రింది చిరునామాకు పంపగలరు. చిరునామా: ఎం.వి.ఆర్. ఫౌండేషన్, బి-474, ఎజి కాలనీ, యుసుఫ్‌గూడ పోస్ట్, హైదరాబాద్-45.

కథానికలు అందవలసిన చివరి తేది:25-3-2020.

బహుమతులను ఏప్రిల్ 15న శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే కార్యక్రమంలో ప్రకటించి అందచేయబడును. రచయితల ందరూ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

సహృదయ సాహితీ పురస్కారం -2019

సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ వరంగల్ 12 జూలై 2020 మొదటివారంలో నిర్వహించే 24 వ వార్షికోత్సవంలో ప్రముఖ కవులు ఒద్దిరాజు సోదరుల స్మృత్యంకంగా అందించే "సహృదయ సాహితీపురస్కార 2019 కొరకు తెలుగు పద్య కవుల నుండి 2015-2019 మధ్యకాలంలో ప్రచురితమైన వారి పద్య కావ్యాలు / సంపుటాలు మూడు (3) ప్రతులు పంపవలసిందిగా ప్రధానకార్యదర్శి డావ్ఎన్.వి.ఎన్.చారి ప్రకటించారు. 1996 నుండి ప్రతివార్షికోత్సవంలో నవల, కథ, వచనకవితా , పద్యకవిత సాహితీవిమర్శలో ఒక సాహితీప్రక్రియకు ఆవృత్తంగా ఈ పురస్కారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. **ఏప్రిల్ 30 లోగా** కుందా వర్షుల కృష్ణమూర్తి ,సాహిత్య కార్యదర్శి " శ్రీమాత' ప్లాట్ నం.207 ఇంటి.నం. 02-07-580 సెంట్రల్ ఎక్సయిజ్ కాలనీ హనుమకొండ 506001 ఈవశ్రీశ్రీ.నినీ 9849366652 చిరునామాకు పంపవసిందిగా కోరుతున్నారు

- డా. ఎన్ .వి.ఎన్ చారి ,ప్రధాన కార్యదర్శి

భారత కవనం

లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం - సదస్సు, జన కవనం

మార్చి 15, ఆదివారం, ఉ॥ 10 గంటల నుండి **సా॥ 6** గంటల వరకు
వేదిక : ఎం.బి. విజ్ఞానకేంద్రం, విజయవాడ.

ప్రారంభ సభ: ఉదయం 10 గంటలకు

అంశం : **భారతీయ సమాజం - శాసనం - సాహిత్యం**
ఆహ్వానం : **కె. సత్యరంజన్,** ప్రధాన కార్యదర్శి, సాహితీస్రవంతి
సభాధ్యక్షులు : **వొరప్రసాద్,** అధ్యక్షుడు, సాహితీస్రవంతి
కీలక ప్రసంగం : **తెలకపల్లి రవి,** గౌరవ అధ్యక్షులు, సాహితీస్రవంతి
ప్రారంభ ఉపన్యాసం : **కడియాల రామమోహన్‌రాయ్,** ప్రముఖ సాహిత్య విమర్శకులు
ముఖ్య అతిథి : **కె. రామచంద్రమూర్తి,** అడ్వైజర్, పబ్లిక్ పాలసీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం
ప్రత్యేక అతిథి : **ఆర్. మల్లికార్జున రావు,** సి.ఇ.ఓ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సమితి
సందేశాలు : **ఖాదర్ మొయినుద్దీన్, శరత్,** అరసం, **అరసవిల్లి కృష్ణ,** విరసం
రమాసుందరి, మాతృక, **వి. రాధిక,** జనసాహితి,
పిన్నమనేని మురళీకృష్ణ, ఎం.బి. విజ్ఞానకేంద్రం,
వినయ్‌కుమార్, సామాజిక పరివర్తన
జనకవనం నిర్వహణ : **జంధ్యాల రఘుబాబు, పి. కుమారస్వామి,**
డా॥ రావెళ్ళ శ్రీనివాసరావు, శాంతిశ్రీ, కె.ఎక్స్. రాజు

భోజన విరామం: 1.30 - 2.30

మధ్యాహ్న సభ: 2.30 గంటలకు

అంశం : **భారత రాజ్యాంగం - నేటి సవాళ్ళు - రచయితలు**
ఆహ్వానం : **గనారా,** రాష్ట్ర ఉపాధ్యక్షులు, సాహితీస్రవంతి
సభాధ్యక్షులు : **సత్యాజీ,** రాష్ట్రకమిటీ సభ్యులు, సాహితీస్రవంతి
కీలక ప్రసంగం : **కె. ఎస్. లక్ష్మణరావు,** శాసనమండలి సభ్యులు
సందేశాలు : **ఉషా ఎస్. డాని,** ప్రముఖ సాహిత్య విమర్శకులు,
అంద్ర మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి, కెవిపిఎస్,
అరుణ గోగుల మండ, ప్రముఖ కవయిత్రి, **వేంపల్లి షరీఫ్,** ప్రముఖ కథారచయిత
సయ్యద్ సలార్, న్యాయవాది
జనకవనం నిర్వహణ: **చీకటి దివాకర్, డా॥ ఎం. ప్రగతి, కెంగార మోహన్,**
చింతాడ రామారావు, నూనెల శ్రీనివాసరావు
సమన్వయం : **తెలకపల్లి రవి,**
వివరాలకు: **:వొరప్రసాద్ - 9490099059, కె. సత్యరంజన్- 8341951646**
కె. లక్ష్మయ్య - 9490099057

సాహితీస్రవంతి - ఎం.బి. విజ్ఞానకేంద్రం

ఆంధ్రప్రదేశ్ బడి పిల్లల కథలు

(పదమూడు జిల్లాల వారీగా పదమూడు కథా సంకలనాలు)

కొత్తనీరు ప్రవాహాన్ని పరివ్యాప్తం చేయడమేకాక జవసత్వాల్నిస్తుందన్నది నిజం. అది ఇవ్వాళ్ళ మన పిల్లలు చదువుకునే సాహిత్యంలో స్పష్టంగా కనిపిస్తోంది. మన బడి పిల్లలు రాసిన రచనలతో దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఈ మధ్య కాలంలో రెండు వందల యాభైకి పైగా పుస్తకాలు రావడం అందుకు నిదర్శనం. ఇక 'బాల చెలిమి' విషయానికి వస్తే తెలుగు బాలల సాహిత్య చరిత్రలోనే తొలిసారిగా 'తెలంగాణ బడి పిల్లల కథలు' పేర తెలంగాణలోని పాత పది జిల్లాల వారీగా బడి పిల్లలు రాసిన కథలను ప్రచురించి పది పుస్తకాలను ఒకే వేదికపైన ఆవిష్కరించి కొత్త చరిత్రను సృష్టించింది. ఇవేకాక బాలసాహిత్య లోకంలో మరికొన్ని మేలిమి రచనలు, అనువాదాలు, తెలంగాణలోని కొత్త జిల్లాల వారిగా గేయాలు, కథా సంకలనాలను 'బాలచెలిమి' త్వరలో తేనుంది.

'ఆంధ్రప్రదేశ్ బడి పిల్లల కథలు' పేర పదమూడు జిల్లాల వారీగా మన బడి పిల్లలు రాసిన కథలను సంకలనాలుగా ప్రచురించాలని బాలచెలిమి సంకల్పించింది.

- ఈ సంకలనాల కోసం ఆయా జిల్లాల లోని బాలబాలికలు తమ స్వీయ రచనలను/కథలను పంపాల్సిందిగా కోరుతున్నాం. విజ్ఞానం, వినోదం, ఆనందం, మానవ సంబంధాలు, జీవజంతుజాలాలపై ప్రేమ, పర్యావరణ పరిరక్షణ వంటి వివిధ అంశాలపై కథలను ఆహ్వానిస్తున్నాం.

-కథలను తెల్ల కాగితంపై ఒకవైపునే రెండు ఎ4 కాగితాలకు మించకుండా రాయాలి.

-రచయిత పేరు, తల్లితండ్రుల పేర్లు, పాఠశాల చిరునామాతో పాటు కథ వెంట ప్రధానోపాధ్యాయుల ధ్రువ పత్రాన్ని జతపరచాలి. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం, పుస్తకము మరియు పాఠశాలకు పుస్తకాల సెట్ అందజేయబడుతుంది.

- కథల ఎంపికలో సంపాదక మండలిదే తుది నిర్ణయం. కథ ఎంపికైన బాలరచయితలకు ధ్రువీకరణ పత్రం అందజేయబడుతుంది.

-వివరాలకు బాలచెలిమి ప్రచురణలు మొబైలు: 8686664949 ను సంప్రదించవచ్చు. -కథలను 20 మార్చి , 2020 లోగా దిగువ పేర్కొన్న చిరునామాకు వారి జిల్లా పేరుతో పంపాలి. **'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమి',** 'భూపతి సదన్', 3-6-716, స్ట్రీట్ నెం. 12, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ

స్వ॥ పాతూరి మాణిక్యమ్మ జాతీయ స్థాయి స్మారక సాహిత్య పురస్కారం-2020

మా అమ్మగారైన స్వర్గీయ పాతూరి మాణిక్యమ్మ సాహిత్య పురస్కారం కొరకు 2019 సం॥లో ప్రచురింపబడిన తెలుగు వచన కవితా సంపుటులను ఆహ్వానిస్తున్నాము. ఈ పోటీకి ఏ రాష్ట్రంలోని తెలుగు వారైనా పాల్గొనవచ్చును. విజేతకు **రూ.5000/-**లు నగదు బహుమతి మరియు ఘనంగా సన్మానం జరుపబడును. కవులు రెండు కవితా సంపుటులను తేది. 30-04-2020లోగా ఈ క్రింది చిరునామాకు పంపగలరు. కవితా సంపుటులను పంపవలసిన చిరునామా: డా॥ పాతూరి అన్నపూర్ణ, 1156/28-1, ప్రశాంతినగర్, నవలాకులతోట, నెల్లూరు-2. సెల్: 9490230939

మన జీవితమే ఓ గనిలాంటిది

రచయిత్రి వ్యక్తిత్వ వికాస నిపుణురాలు డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి



గంజి భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న ఆకృతి సంస్థ సభ్యులు

మహిళలు ప్రతికూల పరిస్థితులను అధిగమించాలని ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణురాలు డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ గణేశ్ దేవాలయ కళావేదికపై మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె కీలకోపన్యాసం చేశారు. మహిళలు స్ఫూర్తి కోసం ఎక్కడో వెతకాల్సిన పనిలేదని, మన జీవితమే ఓ గనిలాంటిదన్నారు. ఆ గనిలోంచే అన్నింటిని వెతుక్కోవాలని సూచించారు. కష్టాలు ఎదురైనప్పుడు నిరాశ నిస్పృహలు సుడిగాలిలా చుట్టుముడతాయని, వాటిని అధిగమించే గట్టి ప్రయత్నం చేయాలన్నారు. కష్టాల్లో లింగ వివక్ష ఉంటుందని మహిళలను అది మరింత కృంగదీస్తుందన్నారు. ప్రతికూల పరిస్థితులను దాటేందుకు మహిళలు ఎప్పటికప్పుడు వ్యూహాలు రచించుకుంటూ ముందుగా సాగాలన్నారు. ప్రముఖ నటుడు కాకరాల మాట్లాడుతూ రచయితగానే కాక వ్యక్తిత్వ వికాస నిపుణురాలిగా భాగ్యలక్ష్మి అందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆకృతి సుధాకర్, సోమయాజులు, మాగంటి ప్రసాద్, బాలకృష్ణ శర్మ, పార్థసారథి పాల్గొన్నారు.

ప్రతి మహిళా ఒక ఆరోగ్య మంత్రి కావాలి

మానసిక, శారీరక, ఆరోగ్య రక్షణలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, అందుకే ప్రతి మహిళా ఒక ఆరోగ్య మంత్రి కావాలని సైకియాట్రిస్టు హరికుమార్ రవ్వ అన్నారు. సోమవారం అశోక్‌నగర్‌లో మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హరికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సైకాలజిస్ట్‌లు డాక్టర్ హిప్నో కమలాకర్, డాక్టర్ హిప్నో పద్మా కలాకర్, సైకాలజిస్ట్ విజయశ్రీ, అరుణ, రాధ, వెంకట నర్సమ్మ, లలిత, డా॥ జి. వీరభద్రం, మడమంచు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'మహిళలకు సమాన హక్కులు అవసరం'

సమాజ నిర్మాణంలో స్త్రీ, పురుషులు సమాన భాగస్వాములని సమసమాజ ఆవిర్భావానికి మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు లభించడం అవసరమని ఏపీ తెలుగు అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. మహిళా దినోత్సవాన్ని దేశదేశాల్లో జరపడానికి పిలుపునిచ్చిన ఐక్యరాజ్యసమితి ఆలోచన అభినందనీయమని ఆమె హర్షం వెలిబుచ్చారు. సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభ సౌజన్యంతో ఆదివారం కళాలలిత కళావేదికలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె అతిథిగా విచ్చేశారు. అతిథులుగా ప్రముఖ రచయిత్రి కె. నిర్మల, సామాజికవేత్త కల్పన, త్యాగరాయ గానసభ అధ్యక్షులు కళా జనార్ధనమూర్తి, హాజరయ్యారు. అకాడమీ స్థాపక అధ్యక్షురాలు డా॥ సి. దేవసేన సభాధ్యక్షత వహించి కార్యక్రమ నిర్వహణ, పర్యవేక్షణ చేశారు. మొదట వర్ధమాన శాస్త్రీయ నృత్య కళాకారిణి జేషిత కూచిపూడి సంప్రదాయంలో నృత్యాంశాలను ప్రదర్శించారు.

మహిళా పురస్కారాల ప్రదానం

దేవి మహిళా మండలి నిర్వాహకులు ఆదివారం త్యాగరాయ గానసభ సహకారంతో కళా దీక్షితులు ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసిన మహిళలకు విశిష్ట పురస్కారాలు ప్రదానం చేశారు. సుప్రసన్నాదేవి, సీవీఆర్ మాణికేశ్వరి, శ్రీవాణి, పద్మలతాజయరామ్ పురస్కారాలు అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సినీనటి, గాయని భానుమతి పాడిన చిత్రగీతాల దృశ్యాలతో రూపొందించిన లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా ఏపీ తెలుగు అకడమీ అధ్యక్షురాలు డా॥నందమూరి లక్ష్మీపార్వతి విచ్చేసి విశిష్ట మహిళా పురస్కారాలు ప్రదానం చేశారు. ఎస్వీ రామారావు సభాధ్యక్షత వహించారు. నిర్వహణ సంస్థ అధ్యక్షురాలు పి.శ్రీదేవి, కార్యదర్శి సుజాత పర్యవేక్షణ చేశారు.

మహిళా ప్రముఖులకు సత్కారాలు

శారద మ్యూజిక్ అకాడమీ నిర్వాహకురాలు శారద నిర్వహణలో గాయనతి దమయంతి ఆదివారం త్యాగరాయ గానసభ ప్రధాన ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'మానవజాతి మనుగడకే ప్రాణం పోసింది మగువ' సినీ సంగీత విభావరిని సమర్పించారు. గాయనీ గాయకులు శైలజ, గోవిందలక్ష్మి, జ్యోతిర్మయి, వేణుగోపాల్, రాము, సుబ్రహ్మణ్యం, వాసుదేవరెడ్డి. అశోక్‌కుమార్, కౌండిన్య, సుబ్బిరెడ్డి, కేశవరావులు గానం చేశారు. ఆనందరెడ్డి వాద్యసంగీతం సమకూర్చారు. ఈ సందర్భంలో వివిధ రంగాల నుంచి ఎంపిక చేసిన విశిష్ట మహిళలు, ధనలక్ష్మి, డా॥సుజాత, సావిత్రి, ఉషను సత్కరించారు. అతిథులుగా ప్రముఖులు బూర్గుల మధుసూదన్, ఆర్. రమేష్, సీహెచ్. త్రినాథరావు పాల్గొన్నారు. వ్యాఖ్యానం రమణాచారి చెప్పారు.

బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ నిడుయోలు వెంకట సుబ్బారావు రచించిన శార్వరి నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిష్య రత్న బ్రహ్మశ్రీ ముడుంబై వెంకటచార్యులు ఆవిష్కరించారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించారు. గౌరవాధ్యక్షుడు సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళాలోకం సమాన హక్కుల కోసం కదం తొక్కుతుందని ప్రముఖ రచయిత దేవరాజు మహారాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రచయిత సతీశ్‌బాబు రచించిన 'మీరు మనసు మానసిక ఆరోగ్యం, డాక్టర్ జ్యోతి రచించిన 'మానసిక ఒత్తిడి' 'ఆమె మౌనభావాలు' పుస్తకాలను దేవరాజు మహారాజు ఆవిష్కరించారు. హైకోర్టు న్యాయవాది హేమలత, హేమబిందు తదితరులు పాల్గొన్నారు

మహిళలే సమాజ నిర్మాతలు: బీయస్.రాములు

సమాజ నిర్మాతలు మహిళలేనని రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ చైర్మన్ బియస్.రాములు అన్నాడు. మూఢ నమ్మకాలను పారదోలి శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సావిత్రిభాయిపూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ సామాజిక రంగాల్లో రాణించిన మహిళలను పాలువాలు ప్రశంస పత్రాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బెల్లం మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బియస్.రాములు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయం ఎదిగినప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమని అన్నారు. నేడు మహిళలు పురుషులతో సమానంగా రాణించడం అభినందనీయమని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త సీహెచ్ రేఖారావు, జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ సభ్యురాలు జి. జ్యోతి, కరుణా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ వీణ సరస్వతి, ప్రముఖ పారిశ్రామిక దాసరి అరుణ తదితర మహిళలు పాల్గొన్నారు.

మహిళల భద్రత అందరి బాధ్యత-ఐజీ స్వాతి లక్రా

మాదాపూర్‌లోని సైబర్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ కడల్స్ సారథ్యంలో ఉమెన్స్ లీడర్‌షిప్ అవార్డు-2020 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి జీవిత సాఫల్య పురస్కారాలను అందజేశారు. ముఖ్య అతిథిగా ఐజీ స్వాతి లక్రా మల్లారెడ్డి హెల్త్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రీతిరెడ్డి, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షుడు రాంరెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతి లక్రా మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎక్కడికి వెళ్లినా అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలన్నారు. మహిళల భద్రత కేవలం పోలీసులదే కాదు.. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళల భద్రతను బాధ్యతగా భావించాలన్నారు. మహిళల ప్రతిభను గుర్తించి ఈ అవార్డులను అందజేయడం గొప్ప విషయమని అన్నారు. పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళాభ్యున్నతి శుభపరిణామం

విద్య, ఉద్యోగ, రాజకీయ, పారిశ్రామిక తదితర అన్ని రంగాలలో మహిళలు ప్రగతిని సాధిస్తుండడం సమాజంలో శుభపరిణామమని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ ఎంబీసీ సంక్షేమ సంఘం, మహాత్మ జ్యోతిబాపూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గోల్కొండలోని హైదరాబాద్ జిల్లా బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ సంక్షేమాధికారి విమలాదేవిని ఉత్తమ ఆదర్శ అధికారిణి పురస్కారంతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా హాస్టల్ వెల్ఫేర్ అధికారులను కూడా సత్కరించారు. ఫౌండేషన్ చైర్మన్ డా. రవిశంకర్, వ్యవస్థాపక అధ్యక్షులు సంగెం సూర్యారావులు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.